# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 6, మార్చి 2025 | 16 పేజీలు


## కొడవటంచ జాతర ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



16లో..

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

# పరీక్షల వేళ.. మండుతున్న ఎండ



- పెరిగిన ఉష్ణోగ్రతలు.. నిప్పులు కురిపిస్తున్న సూర్యుడు
- వడగాలులు ఎండలు ఉంటాయంటున్న వాతావరణ శాఖ అధికారులు
- విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ల సూచన
- మరింత పెరగనున్న ఉష్ణోగ్రతలు

ప్రభాతవార్త, హనుమకొండ బ్యూరో : వార్షిక పరీక్షల సీజన్ ప్రారంభమైంది. ఇక వరస పరీక్షలు జరగనున్నాయి. బుధవారం ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈనెల 21 నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతాయి. ఆ తర్వాత డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ పరీక్షలు జరగనున్నాయి. ప్రవేశ పరీక్షలు కూడా నిర్వహించేందుకు షెడ్యూలు ప్రకటించారు. జూన్ వరకు ప్రవేశ పరీక్షలు నిర్వహించేలా అధికారులు టైం టేబుల్ విడుదల చేశారు. ఈ క్రమంలో విద్యార్థులంతా పరీక్షలపై దృష్టి పెట్టారు. ప్రిపరేషన్ లో నిమగ్నమయ్యారు. ఎండలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఇకముందు ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. వడగాలులు కూడా వీచే అవకాశం ఉందని స్పష్టం చేశారు. పరీక్షల వేళ మండుతున్న ఎండలు విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తుంది.

2 లో..

# సమానత్వంతోనే సమాజ పురోగతి



16లో..

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు జిల్లా ప్రభాత వార్త: మార్చి8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగు జిల్లాలో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో వివిధ శాఖలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో నిర్వహిస్తున్న క్రీడలను బుదవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా ఉద్యోగులకు 16 రకాల క్రీడలను నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని,క్రీడలలో మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు.

2 లో..




# ఆ అధికారి ఉండంగా మాకేంది..?

- అన్నింటా అభయాలు మాకే..?
- రేషన్ బియ్యం సరఫరాలో మాచేయి పైచేయినే..!

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రేషన్ బియ్యం సరఫరాలో అనేక కోణాలు తెలతెల్లం అవుతున్నాయి. 'ప్రభాతవార్త' గత మూడు రోజులుగా అనేక కథనాలను ప్రచురితం చేస్తుండగా బుధవారం కొత్తకోణం బట్టబయలు అయ్యింది. ఏకంగా ఓ మిల్లరు యజమాని పోలీసులను కట్టుకొనే తతంగం చేస్తున్నాం.. మీరేంతా మాకు అడ్డుపడేంది అనే కోణంలో కొంతమందిని చులకగనా చూస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా మాకు మంత్రి అండదండలు ఉన్నాయంటూ ఫోటోలకు కూడా ఫోజులు ఇచ్చారని తెలుస్తోంది.

# పరీక్షల వేళ.. మండుతున్న ఎండ

మొదటిపేజీ తరువాయి

సూర్యుడు నిప్పులు కురిపిస్తున్నారు. దీంతో విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యే సమయంలో అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. ఎండవేడిమికి నీరసపడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరిస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో గత రెండు రోజులుగా ఉష్ణోగ్రతలు పెరిగాయి. ఇంటర్మీడియట్ పరీక్షలు పూర్తి కాగానే పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతాయి. ఆ తర్వాత ఒకటవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు వార్షిక పరీక్షలు జరుగుతాయి. ఎండలు పెరుగుతున్న క్రమంలో విద్యార్థులు ఎండవేడిమికి నీరసం చెందే అవకాశాలు కనిపిస్తున్నాయి. పరీక్షల సమయం కావడంతో విద్యార్థులు పుస్తకాలతో కుస్తీ పడుతుంటారు. చదువుపై దృష్టి పెడతారు. ఈ నేపథ్యంలో ఒత్తిడికి కూడా గురవుతారు. సక్రమంగా ఆహారము తినకుండా చదువుతూ పోతే నీరసపడే పరిస్థితులు ఏర్పడతాయి. ఈ క్రమంలో విద్యార్థులు పరీక్షలు రాసే ఓపిక కూడా ఉండదు. అందుకే డాక్టర్లు పలు సూచనలు ఇస్తున్నారు. పెరుగుతున్న ఎండలకు అప్రమత్తంగా ఉండాలని పేర్కొంటున్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు. పరీక్షా కేంద్రాల్లో సక్రమమైన సౌకర్యాలు లేకపోతే విద్యార్థులు కొంతమేరకు ఇబ్బందులు పడక తప్పదు. రేకుల గదులు సక్రమమైన వెలుతురు లేకపోతే విద్యార్థులు కొంతమేరకు నీరసపడతారు. ఈ సమయంలో నీరు ఎక్కువగా తాగాలని సూచిస్తున్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు నీళ్ల బాటిల్ను వెంట తీసుకొని వెళ్లాలని మధ్యలో నీరు తాగాలని సూచిస్తున్నారు. ఎండవేడిమికి వడదెబ్బకు గురయ్యే ప్రమాదము ఉంది. 24 గంటల సమయంలో 10 గ్లాసుల వరకు నీరు తాగాలని తప్పనిసరిగా టోపీ గొడుగు వాడాలని తేలికపాటి దుస్తులు ధరించాలని డాక్టర్లు సూచిస్తున్నారు. కూల్ డ్రింక్స్ సేవించవద్దని నూనె పదార్థాలు తినవద్దని ఉప్పు ఎక్కువగా ఉంటే జంక్ ఫుడ్స్ తీసుకోవద్దని సూచిస్తున్నారు. మార్చి మొదటి వారంలోనే ఎండలు మండుతుంటే ఏప్రిల్ మే మాసాల్లో మరింత ఎండలు మండే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉదయం 10 అవగానే ఎండ వేడిమి పెరుగుతుంది. ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. శీతల పానీయాలకు గిరాకీ పెరిగింది. విద్యుత్తు వాడకం కూడా పెరిగింది. ఏసీలు కూలర్లు వాడుతున్నారు. కూలర్లు కొనుగోలు చేస్తున్నారు. చల్లదనాన్ని కోరుకుంటున్నారు. ఇకముందు విద్యుత్తు వాడకం మరింత పెరుగుతుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. విద్యార్థులంతా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. నిమ్మరసం కొబ్బరినీళ్లు మజ్జిగ తాగాలి అని సూచిస్తున్నారు. ఆకు కూరలు కూరగాయలు తో కూడిన ఆహారాన్ని తీసుకోవాలంటున్నారు. నీటి శాతం ఎక్కువగా ఉన్న కూరలు తీసుకుంటే శరీరము డీహైడ్రేట్ కాకుండా చూసుకోవచ్చని డాక్టర్లు సూచిస్తున్నారు. అందుకు తగ్గట్లు నిద్రపోవాలని పేర్కొంటున్నారు. అల్పాహారాన్ని తీసుకోవాలని తరచుగా నీరు తాగకపోతే శరీర ఉష్ణోగ్రతల సమతుల్యత దెబ్బతింటుందని పేర్కొంటున్నారు. తేలికపాటి పదార్థాలను తినాలని డాక్టర్లు విద్యార్థులకు సూచిస్తున్నారు. పరీక్షా కేంద్రాల్లో వైద్య సిబ్బంది కూడా అందుబాటులో వచ్చారు. పరీక్ష సమయంలో విద్యార్థులు నీరసానికి గురైతే వెంటనే వైద్య సేవలు అందించేలా అధికారులు ఏర్పాటు చేశారు. పెరుగుతున్న ఎండల దృశ్య పరీక్షల సమయం నేపథ్యంలో అత్యంత జాగ్రత్తలు పాటించాలని డాక్టర్లు విద్యార్థులకు సూచిస్తున్నారు.

## ఆ అధికారి ఉండంగా మాకేంది..?

మొదటిపేజీ తరువాయి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరఫరా చేస్తున్నా పేదోళ్ల బియ్యం(రేషన్ బియ్యం)కు వెనుకాల ఇన్ని కోట్ల వ్యాపారం ఉంటుందా అని జిల్లా ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఈ ఉదంతానికి ఆ అధికారికి వెనుక ఉండి అక్రమాలకు పాల్పడుతున్న మిల్లర్లకు అండదండలుగా నిలుస్తున్న అధికారి ఎవరు అయ్యారనే కోణంలో ప్రజలు తీవ్ర ఆలోచనలు చేస్తున్నారు. ఇప్పటికైనా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరుగుతున్న రేషన్ బియ్యం, మిల్లర్ల దందా తెరవెనుక ఉన్నా సంబంధిత ఉన్నత అధికారి ప్రమేయం తేటతెల్లం అయ్యేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపి, ప్రభుత్వ ప్రజా ధనాన్ని నిర్వీర్యం చేయకుండా అడ్డుకట్ట వేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి.



ములుగు జిల్లా ప్రభాత వార్త

బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎలాంటి సమస్యలు లేని వాటిని వెంటనే పరిష్కరించాలని సూచించారు. 2020 లో దరఖాస్తు చేసుకున్న వారికి అప్పటి మార్కెట్ వాల్యూ ప్రకారమే ఫీజు ఉంటుందని, మార్చి 31 లోపున ఫీజు చెల్లించే వారికి 25 తగ్గింపు వర్తిస్తుంది అని ఇది మంచి అవకాశమని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు తెలియ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రెవిన్యూ, ఇరిగేషన్, పంచాయితీ రాజ్ అధికారులు సమన్వయం చేసుకుని ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశం లో జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, డిస్ట్రిక్ట్ ఇరిగేషన్ ఆఫీసర్ అప్పలనాయుడు, తహసిల్దార్ విజయ భాస్కర్, ఎంపీలు, ఆర్ఐలు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు పట్టుబడ్డ మావోయిస్టు కొరియరులు..

ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం) ప్రభాత వార్త:



వెంకటాపురం మండలం కొత్తపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఆదివారం మధ్యాహ్నం సమయంలో నలుగురు వ్యక్తులు అనుమానాస్పద స్థితిలో చేతిలో సంచులతో చర్ల వైపు నుండి వచ్చే ఆటో దిగి నడుచుకుంటూ వస్తూ పోలీస్ సిబ్బందిని చూసి పారిపోతుండగా పోలీసు వారు అనుమానాస్పద స్థితిలో వారిని పట్టుకొని, విచారణ చేపట్టారు. బాడిసె అనిల్ (33),కుర్సామి భామన్(35),మడవి సుక్కు(32),సోడి ఇడుమాల్(28) వీరు బీజాపూర్ జిల్లా, ఛత్తీస్ ఘడ్ ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంకి చెందినవారుగా గుర్తించారు. వీరు నలుగురు గత కొంత కాలంగా నిషేధిత సి.పి.ఐ మావోయిస్ట్ పార్టీ యొక్క సంఘాలలో కొరియర్ గా పనిచేస్తున్నామని చెప్పి, ఛత్తీస్ ఘడ్ సరిహద్దు దాటి తెలంగాణ సరిహద్దు ఏరియాలో పోలీస్ పార్టీ కదలికలను కనిపెట్టి పార్టీకి చేరవేసుకుంటూ, నిషేధిత సి.పి.ఐ మావోయిస్ట్ పార్టీ వారికి కావలసిన దుస్తులు, ఎలక్ట్రానిక్ వస్తువులు, బూట్లు, చట్ట వ్యతిరేఖమైన పనులకు ఉపయోగించే వస్తువులను చేరవేస్తున్నారని విచారణలో తెలిపినట్టు పోలీసులు చెప్పారు. ఈ క్రమంలో ఆదివారం నాడు ఈ నలుగురము కలిసి సి.పి.ఐ మావోయిస్ట్ పార్టీకి ఏదో ఒక పని చేయాలనే ఉద్దేశ్యంతో గతంలో మావోయిస్ట్ పార్టీ వారు ఇచ్చిన డబ్బులు తీసుకొని చర్ల ఏరియాకు వెళ్ళి అక్కడ వారికి కావలసిన దుస్తులు, ఎలక్ట్రానిక్ వస్తువులు, మొబైల్ చార్జర్ లు, బూట్లు మరికొన్ని నిత్యావసర వస్తువులు కొనుక్కొని రాత్రి అక్కడే పడుకొని, సోమవారం నాడు మధ్యాహ్నం సమయంలో నలుగురు కలిసి చర్ల నుండి ఆటోలో ఎక్కి విజయపురి కాలనీ శివారులో దిగి కొత్తపల్లి క్రాస్ రోడ్డు ద్వారా ఛత్తీస్ ఘడ్ ఏరియాకు నడుచుకుంటూ వస్తుండగా, సుమారు రెండు గంటల సమయంలో వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీస్ వారికి పట్టుబడి నేరం అంగీకరించినారని పోలీసులు తెలిపారు. ఈ నలుగురిని అరెస్ట్ చేసి కోర్టు వారి ఎదుట హాజరుపరిచి రిమాండ్ కు పంపించారని పోలీసులు తెలిపారు. గ్రామస్తులందరినీ ప్రభుత్వ నిషేధిత సి.పి.ఐ మావోయిస్టు పార్టీకి సహకరించవద్దని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని పోలీస్ కోరారు. ఏజెన్సీలో అమాయక గిరిజనులను బలవంతంగా నేరాలకు పాల్పడే విధంగా వారిని ప్రోత్సహిస్తూ వారి జీవితాలను నక్సల్స్ నాశనం చేస్తున్నారని అన్నారు. నక్సల్స్ ఎల్లప్పుడూ ఆదివాసీల ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ వారి స్వంత ప్రయోజనాలను నెరవేర్చుకోవడానికి ఆదివాసి ప్రజలను ఉపయోగించుకున్నారని అన్నారు.

## పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి.

ములుగు జిల్లా ప్రభాత వార్త,



బుధవారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో పదవ తరగతి వార్షిక పరీక్షల ఏర్పాట్లపై విద్యా, రెవెన్యూ, పోలీస్, వైద్య, పోస్టల్ శాఖ అధికారులతో అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి. సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చ్ 21 నుంచి ఏప్రిల్ 4 వ తేదీ వరకు జరిగే పదవ తరగతి వార్షిక పరీక్షలకు 21 సెంటర్లలో మొత్తం 3134 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉదయం 9:30 గంటల నుంచి 12:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. ఒక్కో పరీక్ష కేంద్రానికి ఒకరు చొప్పున సిట్టింగ్ స్క్వాడ్ లు, అలాగే చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్ట్మెంటల్ అధికారులను నియమించామన్నారు. అదేవిధంగా ఏర్పాటు చేసే 2 రూట్లలో రూట్ అధికారులను కేటాయించామని వెల్లడించారు. పరీక్షల నిర్వహణలో భాగంగా విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి ముందుగా శిక్షణ ఇవ్వాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను అనుమతించరాదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను ముందుగా మూసివేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా పరీక్ష కేంద్రాలలో నిరంతర విద్యుత్, తాగునీరు ఉండేలా చూడాలని మూత్రశాలల సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రశ్నాపత్రాలను పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో పరీక్షా కేంద్రాలకు తరలించాలని అన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను ఆయన కోరారు. విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, రబ్బర్, హాల్ టికెట్లను మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. ప్రతి సెంటర్ కు ఇద్దరు కానిస్టేబుళ్ళతో తప్పక బందోబస్తు నిర్వహించాలన్నారు. వేసవి దృష్ట్యా అన్ని కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్ లో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండాలని, ఆశా వర్కర్ లను నియమించాలన్నారు. పరీక్ష రాసే విద్యార్థుల గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని అన్నారు. అదేవిధంగా పరీక్షా కేంద్రాల్లో ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సు సౌకర్యం కల్పించాలని, అలాగే విద్యార్థులకోసం ఎస్ ఎస్ సి ఎగ్జామ్స్ ప్రత్యేక బస్సులు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ సమావేశం లో అడిషనల్ ఎస్.పి. సదానందం, డి ఎం హెచ్ ఓ గోపాల్ రావు, విద్యుత్ శాఖ డి ఈ నాగేశ్వర రావు, ఏ ఎం వి ఐ వినోద్ రెడ్డి, ఆర్టీసి కంట్రోల్ మోహన్, ఎస్ టి ఓ సురేష్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ సురేందర్, ప్రభుత్వ పరీక్షల సహాయ నియంత్రణాధికారి జయదేవ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ములుగు జిల్లా ప్రభాత వార్త :

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశారు. సీ.సీ కెమెరా నిఘా నీడలో నిబంధనలకు అనుగుణంగానే పరీక్ష నిర్వహిస్తున్నారా? నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? లేదా? అని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ఏ.ఎన్.ఎం, టాయిలెట్స్ అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని సూచించారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి కాపీయింగ్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. ఎలక్ట్రానిక్ వాచ్ లు వంటి ఉపకరణాలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించ కూడదని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి చంద్రకళ, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ తదితరులు ఉన్నారు.




# జర్నలిస్టులకు ప్రమాద బీమా అందించడం అభినందనీయం కలెక్టర్

*భూపాలపల్లి రూరల్, మార్చి 05, ప్రభాతవార్త:*

జర్నలిస్టులకు వ్యక్తిగత ప్రమాద బీమా అవసరం అని, టీ.ఎస్.జె.యూ జర్నలిస్టులకు ప్రమాద బీమా అందించడం అభినందనీయమని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీ.ఎస్.జె.యు) ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా జర్నలిస్టులకు వ్యక్తిగత ప్రమాద బీమా పత్రాలను అందజేశారు. రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగొని ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ఎన్ యుజె(ఐ)జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్ ఆధ్వర్యంలో టీఎస్ జెయు జిల్లా కమిటీ సభ్యులు కలసి జర్నలిస్టుల దాడులకు సంబంధించిన కమిటీని పునరుద్ధరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్



రాహుల్ శర్మ మాట్లాడుతూ జర్నలిస్టులకు టీ.ఎస్.జె.యు ఆధ్వర్యంలో రూ.5 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా ఇవ్వడం సంతోషకరమని అన్నారు. విధి నిర్వహణలో రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా వార్తా సేకరణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. అలాంటి సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. టీఎస్ జె యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రభుత్వ కల్పించే సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని కోరారు. హెల్త్ కార్డులు అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో పని చేసే విధంగా చొరవ తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు, గట్టు రవీందర్, సంయుక్త కార్యదర్శులు పల్నాటి రాజు, కడపాక రవి, కోశాధికారి గా సంగెమ్ శేఖర్, ఆర్గనైజ్ సెక్రెటరీ మారేపల్లి చంద్రమోళి, బొల్లపెల్లి. జగన్, ఈసి సభ్యుడు కె.దేవేందర్ మీడియా ఇంచార్జి కార్యూరి సతీష్.. తదితరులు పాల్గొన్నారు

## ఆటో డ్రైవర్లు ఖాఖీ చొక్కాలు ధరించాలి

**ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్**

*భూపాలపల్లి రూరల్ , మార్చి 5, ప్రభాతవార్త:;*



ఆటో డ్రైవర్లు ఖాఖీ చొక్కా ధరించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని భూపాలపల్లి ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్ హెచ్చరిం చారు. బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలీలో ఖాకీ చొక్కా ధరించకుండా ఆటో నడుపుతున్న డ్రైవర్లందరిని ఆపి ఆటోలను రాణా తరలించి జరిమానాలు విధించారు. అనంతరం ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు ప్రతీ ఒక్కరు తప్పక పాటించాలన్నారు. డ్రైవర్లంతా లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. అతివేగంగా వెళ్లడం, పరిమితికి మించి వాహనదారులను ఆటోలో ఎక్కం చడం వంటివి చేస్తే చర్యలు తప్పవన్నారు. కాలం చెల్లిన ఆటోలను నడపవద్దని. ప్రతీ ఆటోకు నెంబర్లెట్ తప్పనిసరిగా ఉం డాలని, పోలీసుల నెంబర్లు సైతం ఆటోల టాప్లపై వ్రాయించుకోవాలని, ఆటో సీరియల్ నెంబర్లను సైతం అమర్చుకోవాలన్నారు. ఇక నుంచి ఆటోలపై ట్రాఫిక్ పోలీసుల నిరంతర నిఘా ఉంటుందని, నిబంధనలు అతిక్రమించే ఎవరిని వదిలే ప్రసక్తి లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బందితో పాటు సుమారు 20 మంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## సూపర్డెంట్ కు సమ్మె నోటీసులు ఇచ్చిన కాంటాక్ట్ కార్మికులు

*భూపాలపల్లి రూరల్, మార్చి 5, ప్రభాతవార్త:*



భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ సిబ్బంది ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపర్డెంట్ నవీన్ కుమార్ కు వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్క్ ఏజెన్సీ కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నాం మా డిమాండ్ ఈఎఫ్ ఈపీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఈనెల 08.03.2025 నాడు రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేయడం జరుగుతుంది ఈ నిరసన కార్యక్రమానికి అనుమతించగలరని సమ్మె నోటీసులు సూపర్డెంట్ ఇచ్చిన కాంటాక్ట్ కార్మికులు ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు..

## తాడిచెట్టు పైనుంచి పడి గీతా కార్మికుడికి గాయాలు

*రేగొండ, మార్చి 5 ప్రభాతవార్త :*



తాడిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి గాయాలైన సంఘటన బుధవారం మండల కేంద్రంలో జరిగింది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన గండి సదయ్య గౌడ్ వృత్తిరీత్యా కళ్ళు గీసేందుకు తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశత్తు మోకు జారి కిందపడ్డాడు. ఈ సంఘటనలో సదయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. చుట్టుపక్కల వారు గమనించి బాధితున్ని 108 వాహనంలో ఆస్పత్రికి తరలించారు.

## 100 ఫీట్ల రోడ్డుకు మార్కింగ్

**త్వరలో ప్రారంభం కానున్న పనులు**

*గణపురం మార్చి 5 ప్రభాతవార్త*



మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ సిస్టం రోడ్డు వెడల్పు పనులకు ఆర్ అండ్ బి అధికారులు శ్రీకారం చుట్టారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా 50 ఫీట్ల వెడల్పుతో మార్కింగ్ చేశారు. ఆర్ అండ్ బి ఏఈ నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో కొలతలు పూర్తి చేశారు. సుమారు 18 కోట్లతో సెంట్రల్ లైటింగ్ సిస్టం రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం కానున్నాయి. త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు ఎఈ నవీన్ రెడ్డి తెలిపారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి ఉమ్మల్ల విజేందర్ తదితర సిబ్బంది ఉన్నారు.

## పాఠశాల విద్యార్థులకు బాగులు పంపిణీ చేసిన దాతలు

*పర్వతగిరి, మార్చి 5, ప్రభాతవార్త*



పర్వతగిరి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఆరు నుండి ఎనిమిదో తరగతి చదివే 150మంది విద్యార్థులకు ప్రభుత్వ ఉపాధ్యాయులు చందా శోభారాణి- రమేష్ దంపతులు 80వేల రూపాయల విలువ చేసే స్కూల్ బ్యాగులను ఉచితంగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి జి.లింగారెడ్డి మాట్లాడుతూ దానగుణం కలవారు నిజమైన ధనవంతులని శోభారాణి మా పర్వతగిరి పాఠశాలను, పేద పిల్లలకు స్కూల్ బ్యాగులు ఉచితంగా అందించడం అభినందనీయమన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడానికి సమాజంలోని సంపన్నులు ముందుకు రావాలని కోరారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం వెంకటరమణారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు ఏ.మనోహర్, డా.ఎం. భాస్కర్, డి.రాధకృష్ణకుమారి, ఏ.తిరుపతి, వీ.పరుశురాములు, పీ.అనిల్‌కుమార్, డా.ఎం.రాజ్యలక్ష్మి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం సింగరేణి బకాయిలను వెంటనే చెల్లించాలి

**35,645 కోట్లకు చేరిన ప్రభుత్వ బకాయిలు**

**వసూలులో గెలిచిన సంఘాల వైఫల్యం**

**బిఎంఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ అప్పానీ శ్రీనివాస్**

*భూపాలపల్లి, మార్చి 05, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు కొన్ని సంవత్సరాలుగా బకాయిపడిన వేలకోట్లను తక్షణమే విడుదల చేయాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ భూపాలపల్లి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కేటీకే 5 ఇంక్లైన్ లో ముఖ్య అతిధులు గా అప్పాని శ్రీనివాస్ కార్మికులను ప్రతి ఒక్కరిని పలకరిస్తూ కలుసుకొని సింగరేణి స్థితి గతులపై సింగరేణిలో రాజకీయ జోక్యం, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల హామీలపై మాట్లాడడం జరిగింది. 2024 డిసెంబర్ నాటికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ట్రాన్స్‌కో, జెన్‌కో సంస్థలు సింగరేణికి ..35,645 కోట్లు (ముప్పై ఐదు వేల ఆరు వందల నలభై ఐదు కోట్లు) బకాయి ఉన్నాయని పేర్కొన్నారు. ఈ బకాయిలు చెల్లించకపోవడం వల్ల సింగరేణి ఆర్థికంగా తీవ్రంగా దెబ్బతిని, సంస్థ మనుగడకే ముప్పు ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ..25,000 కోట్ల బకాయిలు ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వం



అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం బొగ్గు కొనుగోలు చేసిన డబ్బులు కూడా సింగరేణికి ఇవ్వడం లేదనీ, ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణిని తమ అవసరాల కోసం వాడుకుంటూ, సింగరేణి సంస్థ ఆర్థిక స్థితిని మరింత సంక్షోభంలోకి నడుతున్నానని ఆందోళన వ్యక్తం చేశారు. నాడు టిఆర్ఎస్, నేడు కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండూ సింగరేణిని ఏటీఎంగా మార్చుకున్నాయి. కానీ సంస్థ అభివృద్ధికి మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. సింగరేణి కార్మికుల ఓట్లతో గెలిచిన కార్మిక సంఘాల వైఫల్యాన్ని ప్రశ్నించాలని కార్మికులు నిలదీయాలని అప్పాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల్లో రాజకీయ నాయకులు డబ్బు, అధికారాన్ని ఉపయోగించి జోక్యం చేసుకుని, మోసపూరిత హామీలతో కార్మికులను మోసం చేశారని విమర్శించారు. ఇప్పుడు ఈ సంఘాలు బకాయిల వసూలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయి . ప్రభుత్వంపై సింగరేణి బకాయిల కోసం గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు ఒత్తిడి తీసుకురావాలని, లేదంటే బి ఎం ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున చేపట్టబోయే పోరాట ఆందోళనలకు కార్మికులు సిద్ధంగా ఉండాలని కార్మికులను కోరుతున్నాం. పోరాట ప్రత్యేక కార్యాచరణ సమావేశం ఈనెల 8 రోజున భూపాలపల్లి ఏరియా సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బి.ఎం.ఎస్ ఆఫీసులో సాయంత్రం 5:00 గం లకు సింగరేణి స్థితి గతుల పై జనరల్ బాడీ సమావేశంలో పలు పోరాట నిర్ణయాలు తీసుకొని ఏర్పాటు చేయడమైనది. ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా కాల్ సెక్టార్ ఇంచార్జ్ కొత్తకాపు లక్ష్మారెడ్డి, ఏబీకేఎంఎస్ జాతీయ కార్యదర్శి మాధవనాయక్, ఏబీకేఎంఎస్ కార్యదర్శి మండ రమాకాంత్, ఎస్ సి ఎం కె ఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సారంగపానీ ఈ యొక్క సమావేశానికి హాజరవుతున్నందున కార్మికులు విజయవంతం చేయాలని కోరారు. ఈ యొక్క కేటీకే 5 ఇంక్లైన్ కార్మికులను కలుసుకున్న సమావేశంలో ఏరియా ఉపాధ్యక్షులు వి,సుజెందర్ బ్రాంచి సెక్రటరీ రేణుకుంట్ల మల్లేష్ , బ్రాంచి సెక్రటరీ , పిట్ కార్యదర్శి రాజు . పని రమేష్. కొత్తూరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాల మేడలు..!

**ముస్సిపల్ అధికారులకు కాసులు కురిపిస్తున్న అక్రమ నిర్మాణాలు..**

**అసలే అక్రమ నిర్మాణాలు ఆపై బహుళ అంతస్తులు..**

**అనుమతి కొంత.. నిర్మాణాలు కొండంత..**

**పట్టణంలో నిబంధనలకు పాతర..**

**మామూ(ళ్లు)లుగా తీసుకుంటున్న అధికారులు..**

**పక్కదారి పట్టిన పట్టణ ప్రణాళిక విభాగం..**

**కొత్త కమిషనర్ అయినా అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించేనా..?**

*(పరకాల ప్రభాత వార్త )*

పట్టణంలో అక్రమ నిర్మాణాలు మున్సిపల్ అధికారులకు కాసులు కురిపిస్తున్నాయి. నిబంధనల మేరకు సెట్ బ్యాక్, పార్కింగ్ లైసెన్స్ డు సర్వేయర్ ఇచ్చిన ప్లాన్ ప్రకారమే నిర్మాణం జరగాలి. అది కూడా జీ ప్లస్ టూ వరకే నిర్మించుకోవాలి. అయితే పట్టణంలో నిబంధనలకు పాతరేసి అక్రమాల మేడలు లేపుతున్న సంబంధిత అధికారులు మామూఖిళ్ళుఖిలుగా తీసుకుంటున్నారు. ఇప్పటికే పట్టణం అక్రమ కట్టడాలకు నిలయంగా మారింది. పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేస్తూ నిబంధనలకు పాతర పెడుతున్నారు. పరకాల మున్సిపల్ అవినీతి అక్రమాలకు అడ్డాగా మారిందన్న ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. కొత్తగా నిర్మించిన ఇళ్లకు నంబర్లు ఇచ్చేందుకు భారీగా వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముడుపులు తీసుకోవడంతోనే అనుమతులు కొంత తీసుకొని నిర్మాణాలు కొండంత జరుగుతున్న చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. ఈ మధ్య కాలంలో బహుళ అంతస్తుల నిర్మాణాలకు అంతు లేకుండా పోతుందని చెప్పవచ్చు. ఇళ్ల నిర్మాణాలతో పాటు వ్యాపార సంస్థలు అనుమతి ఇచ్చిన దానికంటే ఎక్కువగా నిర్మిస్తున్నారు. భవన నిర్మాణాలను పర్యవేక్షించాల్సిన అధికారులు యజమానులు ఇచ్చే కాసులకు ఆశపడి అక్రమ నిర్మాణాల వైపు కన్నెత్తి చూడడం లేదు. కొందరు వ్యక్తులు తమ పలుకుబడిని ఉపయోగించుకొని ఉన్నతస్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులతో సిఫార్స్ చేయించుకొని ఇష్టారీతిగా బహుళ అంతస్తులు యథేచ్ఛగా నిర్మిస్తున్నారు. బహుళ అంతస్తుల నిర్మాణాలు అధికారుల కళ్ళ ముందే చాలానే కొనసాగుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. పరకాల మున్సిపల్ లో కొత్తగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ అయినా అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించేనా..? చూడాల్సిందే..అనుమతికి మించి నిర్మాణాలు.. మున్సిపల్ పరిధిలో జీ ప్లస్ టూ నిర్మాణాలకు మాత్రమే అనుమతి ఉంది. ఇందుకు టౌన్ ప్లానింగ్ అనుమతి కూడా పొందాలి. కాని ఇక్కడ ఇందుకు పూర్తిగా భిన్నంగా జరుగుతుంది. జీ ప్లస్ టూ నిర్మాణాలకు అనుమతులు తీసుకొని అదనంగా జీ ప్లస్ త్రి, ఫోర్ నిర్మాణాలు చేపడుతున్నారు. పెంటౌజ్ అంటూ రెండు, మూడు గదుల నిర్మాణానికి స్లాబు వేస్తున్నారు. పెంటౌజ్ పేరుతో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన జీ ప్లస్ త్రీ నిర్మాణంలో 4వేల నుండి 5వేల రూపాయల వరకు అద్దెలు వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పట్టణంలోని పలు కాలనీల్లో ఇంటి నిర్మాణాలకు అనుమతులు తీసుకొని ఏకంగా షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మిస్తున్నారు.సెట్ బ్యాక్.. ఎక్కడ..? కాలనీల్లో ఇళ్లు నిర్మించే సమయాల్లో అదే విధంగా దుకాణాల నిర్మాణాలు చేపట్టాలంటే రోడ్డుకు 5 అడుగుల వరకు స్థలం వదలాలి. అలాగే ఆయా నిర్మాణాల స్థాయిని బట్టి సెట్ బ్యాక్ వదలాల్సి ఉంటుంది. చిన్న నిర్మాణాలకు కూడా సెట్ బ్యాక్ తప్పనిసరిగా వదలాల్సి ఉంటుంది. కానీ ఈ నిబంధనలను ఎవ్వరు కూడా పాఠించడం లేదు. ఇలాంటి నిర్మాణాల వల్ల భవిష్యత్తులో రోడ్ల విస్తరణ చేస్తే ఆటంకం కలిగే అవకాశం ఉంటుందని తెలిసినా అధికారులు మాత్రం అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు. నిర్మాణ సమయంలోనే అక్రమ, బహుళ అంతస్తుల నిర్మాణాలను అడ్డుకోకుండా నిర్మించిన తర్వాత తూతుమంత్రంగా ఉన్నతాధికారులకు చెప్పుకోవడానికి నోటీసులిచ్చామంటూ చేతులు దులుపుకుంటున్నారు.పర్యవేక్షణ శూన్యం.. పట్టణంలోని మమత నగర్, శ్రీనివాస కాలనీ, రాంనగర్, ఆకుల వాడ, వెల్లంపల్లి రోడ్డులో ఇప్పటికే చాలా ఇళ్లు బహుళ అంతస్తుల నిర్మాణాలు చేశారు. నిర్మాణాలు పూర్తయినవి అటుంచుతే ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్నవి పదుల సంఖ్యలో ఉన్నాయి కనీసం వీటిని కూడా సంబంధిత అధికారులు అడ్డుకునే ప్రయత్నాలు కూడా చేయకపోవడంతో పాటు ఏనాడు పర్యవేక్షించిన దాఖలాలు కూడా లేకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రోడ్లను ఆక్రమించి అడ్డగోలు నిర్మాణాలు చేపడుతున్న మామూళ్లు తీసుకొని మోనం వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పట్టణంలోని అక్రమ నిర్మాణాలపై ఉన్నతస్థాయి అధికారులు దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు..




## పవిత్ర రంజాన్ మాసం !
## కఠోర నెల ఉపవాసాలు

*(పరకాల ప్రభాత వార్త )*

పవిత్ర రంజాన్ మాసం ఈనెల 2 శనివారం నెలవంక దర్శనం ఇవ్వడంతో ముస్లింలు ఆదివారం తెల్లవారుజామున సహారి తో ఉపవాస (రోజా ) దీక్షలు ప్రారంభించారు. సహారి కరో ఉటో అనే పిలుపుతో ఉపవాసా దీక్షలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమైనాయి. అత్యంత పవిత్ర మాసం రంజాన్ మాసం దివ్య ఖురాన్ మానవాళికి అవతరించిందని ముస్లింలు ఆచరిస్తున్నారు. ముస్లిం క్యాలెండర్ ప్రకారం రంజాన్ మాసం 29 నుంచి 30 రోజులు ఉంటుంది. అర్హులైన వారందరూ రోజా ( ఉపవాసం) ఐదుసార్లు నమాజ్, ఖురాన్ పఠనం చేయాలి. రాత్రి ఇష నమాజు అనంతరం తరావీ య్ నమాజ్ చేయాలి. ఇందులో తరావీయ్ నమాజులో కురాన్ లోని సూరాల తో నమాజ్ కొనసాగడం విశేషం. రంజాన్ నెలలో వచ్చే సబ్ ఎ ఖదర్ జాగరణ రాత్రి నాటికి తరవియ్ నమాజులలో ఖురాన్ పూర్తి అవుతుంది. ఆ జాగరణ రాత్రి నామాజ్ కు పిలుపునిచ్చే మోజన్, నమాజు చేయించిన హాఫీజ్ లను ఘనంగా సన్మానిస్తారు. రంజాన్ ఉపవాస దీక్షలు కొనసాగే నెల రోజులు తరావీ తో పాటు ప్రత్యేక ప్రార్థనలు చేయడం నిబంధన. అలాగే రంజాన్ నెలలో పాపాలను కాల్ చేయడం ఉద్దేశం. ఉపవాస దీక్షలను అల్లాహ దైవదూత ప్రవక్త మహమ్మద్ కు అప్పగించారని ముస్లింలు అంటున్నారు. తెల్లవారుజామున సహారితో ప్రారంభమయ్యే ఉపవాస దీక్ష సాయంత్రం ఇఫ్తార్ తో విరమిస్తారు. రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరు పిత్రా చెల్లించాలని నిబంధన. అది కూడా రంజాన్ పండుగ నమాజ్ కంటే ముందుగానే నిరుపేద బంధువులకు, నిరుపేదలకు, అనాథ శరణాలయాలకు, మదర్సాలకు అందించాలనే నిబంధన. వారు కూడా ఆనందోత్సాహాల మధ్య నిర్వహించుకోగలుగుతారని, అలాగే ధనవంతులైనట్లయితే ఐటీ లాగా ఖి జకాత్ఖి ఇవ్వాల్సి ఉంటుంది. ఆస్తుల విలువ లెక్కించి టాక్స్ చెల్లించినట్లుగా పంపిణీ చేయాలని నిబంధన. నిరుపేదలు,ధనికులు అనే భేదాలు లేకుండా ఆనందో త్సవాల పండుగ.

## చలివాగు ప్రాజెక్టు ఎదుట కాంగ్రెస్ పార్టీ ధర్నా.

*శాయంపేట, మార్చి 5, ప్రభాతవార్త:*

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు శాయంపేట మండలంలోని జోగంపల్లి చలివాగు ప్రాజెక్టు ఎదుట బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు.ఈ మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చి రెడ్డి మాట్లాడుతూ చలివాగు ప్రాజెక్టులో ఎత్తి



పోతల పథకం ద్వారా ప్రాజెక్టులోని నీటి సాంద్రత తగ్గడం వల్ల చుట్టుపక్కల ఆ చలివాగు ప్రాజెక్టు నీరు పై ఆధారపడి సాగు చేసే కొన్ని వందల ఎకరాల భూమికు నీరు అందక పంట పొలాలు ఎండిపోయి రైతులకు నష్టం జరుగుతుందని అన్నారు. కాబట్టి దీన్ని దృష్టిలో ఉంచుకొని నీటి సాంద్రతను తగ్గించకూడదని రైతులను నష్టం జరగకుండా చూసుకునే బాధ్యత ప్రభుత్వానికి ఉందని వెల్లడించారు. ప్రాజెక్టులో నీటిని నిల్వ చేసి ప్రజల పంటసాగుకి నీరు అందాలనే జోగంపల్లి పంప్ హౌస్ నీటిని ఇతర ప్రాంతాలకు తరలించకుండా మోటార్లను బంద్ చేయించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల చల్లా చక్రపాణి, అబ్బు ప్రకాష్ రెడ్డి, బోనపల్లి రఘుపతి రెడ్డి, ఆదిరెడ్డి, మోరే రాజయ్య, శ్రీను,కూరాకుల రాజు, సుధాకర్ రెడ్డి, పోలేపల్లి అశోక్ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

*పరకాల మార్చి 5 (ప్రభాత వార్త )*



ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు బుదవారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు కావడంతో ఎక్కువ మంది నిర్ణీత సమయానికి ముందే పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు. పరకాల పట్టణంలో ఎక్కడా ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా మొదటి రోజు ప్రశాంతంగా ముగిశాయి. రెండు కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షలకు తొలిరోజు 15 మంది గైర్హాజరయ్యారు. పరీక్షల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందో బస్తు ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల్లో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని ఏర్పాటు చేశారు. వేసవి ఎండల దృష్ట్యా పరిశుద్ధ తాగునీటిని ఏర్పాటు చేశారు. పరీక్ష రాసే ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం మాత్రమే పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. దగ్గరలోని జిరాక్స్ సెంటర్, ఇంటర్నెట్ సెంటర్లను మూయించి వేశారు.

## కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను నమ్మి మోసపోయాం.

### బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ.

*శాయంపేట, మార్చి 5, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను నమ్మి ఒక సారి మోసపోయామని మళ్లీ కాంగ్రెస్ పార్టీని నమ్మద్దని బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ అన్నారు. శాయంపేట మండలంలోని నూర్జహాన్ పల్లి గ్రామంలో పల్లె పలకరింపు యాత్రను బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా కొమ్ముల శివ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను,420 హామీలను మేనిఫెస్టోను చూపెడుతూ ప్రజలు మోసం చేశారని, కాంగ్రెస్ పార్టీ అరాచక పాలన గురించి ప్రజలకు అవగాహన కల్పించుటకై బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో పల్లె పలకరింపు యాత్రను చేపట్టినట్లు వెల్లడించారు.కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను నమ్మి మోసపోయామని ప్రజలు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మోసపోమని బిఆర్ఎస్ పార్టీని గెలిపించుకుంటామని ప్రజలు అంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుంటక సమ్మయ్య, జర్పుల రాజు నాయక్, వజీరు కిషన్ రావు, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పోతుగంటి సుభాష్,యూత్ నాయకులు ఎండి రియాజ్, గ్రామస్తులు సాంబమూర్తి ,శీను, రాజేందర్, సాంబన్న పాల్గొన్నారు.



## ఇంటి పన్నులను సకాలంలో చెల్లించి..అభివృద్ధికి సహకరించండి

### మున్సిపల్ కమిషనర్ వెంకటేష్

*పరకాల మార్చి 5 (ప్రభాత వార్త )*

ఇంటి పన్నును సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేష్ తెలిపారు. బుదవారం పరకాల పట్టణంలోని వెల్లంపల్లి రోడ్డు, అంగడి బజార్, దుబాసి వాడలో మున్సిపల్ సిబ్బంది చేపట్టిన ఇంటి పన్ను వసూలు కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 202526వ ఆర్థిక సంవత్సరానికి గాను పెండింగ్ లో ఉన్న ఇంటి పన్ను, నల్ల బిల్లులను చెల్లించడం తో పాటు వ్యాపారస్తులందరూ తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ లు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఇంటి పన్ను బకాయిలు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలన్నారు. పన్నులు చెల్లించని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్ గంజి వెంకట్ రెడ్డి, బిల్ కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లు,సిబ్బంది పాల్గొన్నారు.



# పక్షుల దాహం తీర్చడంలో రారాజులు పల్లె ప్రకృతి వనంలో నీటితోట్ల ఏర్పాటు



ములుగు, మార్చి 4, ప్రభాతవార్త

మూగజీవాల దాహార్తిని తీర్చడంలో వారు మా (దేవ, పోలు)రాజులు... వృత్తి ధర్మం, విధుల పట్ల అంకిత భావం వెరసి ఆ అధికారుల పనితనానికి అద్దం పడుతుంది. పక్షుల దాహాన్ని తీర్చేందుకు వారిలో మెదిలిన ఆలోచన జిల్లాలో పలువురి మదిని కదిలిస్తుంది. వివరాలలోకి వెళితే.., ములుగు జిల్లా లోని జిల్లా పంచాయతీ అధికారి దేవరాజు మదిలో ఒక మంచి ఆలోచన పురుడు పోసుకుంది. అదే తడవుగా వెంటనే మరో నిబద్ధత కలిగిన అధికారికి సూచన చేశాడు. జిల్లాలో ఇటీవల నూతన మండలంగా ఆవిర్భావమైన మల్లంపల్లి మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వర్తించే పోలురాజుకు డిపిఓ పక్షుల దాహార్తి గురించి వివరించాడు. మల్లంపల్లి పల్లె ప్రకృతి వనంలో వేలాది చెట్లు వేపుగా ఎదగడం వివిధ రకాల పక్షులు అందులో నివాసం ఉంటున్నాయి. అసలే వేసవి కాలం అయినందున మండుటెండల కారణంగా పక్షులు తాగేందుకు నీరు లభ్యం కాకపోవడం వాటి మరణానికి కారణం అవుతుందని గ్రహించిన ములుగు జిల్లా పంచాయతీ అధికారి దేవరాజు మల్లంపల్లి పంచాయతీ కార్యదర్శి పోలు రాజుకు ప్రకృతి వనంలో పక్షుల దాహాన్ని తీర్చేందుకు త్రాగునీటి ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆయన సూచనకు వెంటనే స్పందించిన పంచాయతీ కార్యదర్శి వినియోగించి పడేసిన ప్లాస్టిక్ బాటిల్లను కట్ చేసి



అందులో నీళ్ల నింపి 25 చోట్ల ఏర్పాటు చేసి ప్రతిరోజు అందులో నీళ్ల ఉండేలా చూస్తున్నారు. ఆ నీటిని పక్షులు తాగి తమ దాహాన్ని తీర్చుకుంటున్నాయి. జిల్లా అధికారి సూచన మేరకు స్పందించిన మల్లంపల్లి పంచాయతీ అధికారి పోలురాజు వినియోగించిన ప్లాస్టిక్ బాటిళ్లలో రక్షిత నీటిని నింపి పల్లె ప్రకృతి వనంలోని చెట్లలో అక్కడక్కడ పక్షులు తాగే విధంగా ఏర్పాటు చేయడం పట్ల పలువురు అభినందిస్తున్నారు. ప్రకృతి వనంలో ఏర్పాటుచేసిన ఈ నీటిని వివిధ రకాల పక్షులు తాగుతూ వేసవి తాపాన్ని తట్టుకుంటున్నాయి. ఆ అధికారులు చేసిన ఈ పనికి మల్లంపల్లి మండల ప్రజలే కాకుండా ములుగు జిల్లా వాసులు అభినందిస్తున్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని ములుగు జిల్లాలోని ప్రతి మండలంలోని ప్రతి గ్రామంలో ప్రకృతి వనాలలో పక్షులు తాగడానికి నీటిని ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

ములుగు వార్త

# సీతక్కను కలిసి న ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు

ములుగు, మార్చి 5, ప్రభాతవార్త :



రాష్ట్రంలో రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి ముఖ్యంగా ములుగు జిల్లా భూపాలపల్లి జిల్లా రైస్ మిల్లర్ల సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది వెంటనే గౌరవ మంత్రి సీతక్క గారు గౌరవ సివిల్ సప్లై కార్పొరేషన్ కమిషనర్ గారికి ఫోన్ చేసి గతంలో మాదిరిగానే బియ్యం డెలివరీలు చేయడం కొరకు సహకరించండి వేరే జిల్లాలకు బియ్యం డెలివరీలు చేయలేరు అని తెలపడం జరిగింది. అందుకుగాను కమిషనర్ గారు సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కోశాధికారి మోహన్ రైస్ మిల్లర్లు వాసుదేవ రెడ్డి మరియు ఆరే విజయేందర్ భూపాల్ పల్లి జిల్లా కార్యదర్శి యంసాని సంతోష్ కోశాధికారి రవీందర్ రెడ్డి ఉపాధ్యక్షులు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే డబ్బులకు నోచుకునే ఎ న్యూమరేటర్లు

**నెల రోజులు శ్రమించి చేసిన ..**
**పనికి ఫలితం శూన్యం..**
**డబ్బుల కోసం ఎన్యుమరేటర్ల ఎదురుచూపులు**

ములుగు, మార్చి 5, ప్రభాతవార్త

: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే చేసిన ఎన్యుమరేటర్లు ఇంతవరకు డబ్బులకు నోచుకోలేదు. సర్వే పూర్తి కాగానే వెంటనే ఎన్యుమరేటర్లకు, సూపర్వైజర్లకు వారి ఖాతాలో నేరుగా డబ్బులు జమ చేస్తామని అధికారులు తెలిపినప్పటికీ ఆచరణలో విఫలమయ్యారు. తెలంగాణ ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే పై సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను చేపట్టింది. గత సంవత్సరం నవంబర్ నెలలో చేపట్టిన ఈ సర్వేకు అధిక మొత్తంలో ఉపాధ్యాయులను, పంచాయతీ కార్యదర్శులను, అంగన్వాడీ టీచర్లను వినియోగించుకున్నారు. ఉపాధ్యాయులకు పాఠశాల పని వేళల్లో కాకుండా ఉదయం సాయంత్రం వేలల్లో చేయాలని ఉత్తర్వులు జారీ చేయడంతో ఎంతో శ్రమకూర్చి సమగ్ర సర్వేను విజయవంతంగా పూర్తి చేశారు. సుమారు 75 కాలంలతో కూడిన ప్రొఫార్మాలో కుటుంబాల వివరాలను నమోదు చేయడానికి ఒక్కొక్క ఇంటికి సుమారు గంట సమయం వెచ్చించి సర్వే నిర్వహించారు. ఒక న్యుమరేటరు 150 ఇల్లు కేటాయించి వాటిని ఎలాంటి తప్పిదాలు లేకుండా సర్వే చేయాలని ప్రభుత్వ ఉత్తర్వులు ఉండడంతో ఎన్యు మరేటర్లు ఎంతో ఒత్తిడికి గురై తప్పులు లేకుండా సర్వే నిర్వహించారు. అలాగే సర్వే అనంతరం వారు కంప్యూటర్లలో ఆన్లైన్ చేసి సమగ్ర సర్వే ఫామ్ లను ఆయా ఎంపీడీవో కార్యాలయాలలో అందజేశారు. ఈ సర్వే నిర్వహించినందుకు గాను ప్రతి ఎన్యుమరేటరుకు రూ.10000 లు, సూపర్వైజర్లకు రూ.12000 లు గౌరవ వేతనంగా ఇస్తామని ప్రభుత్వం ప్రకటించారు. ఇట్టి డబ్బులను ప్రభుత్వం ముందస్తుగానే ఆయా జిల్లా కలెక్టర్ల అకౌంట్లకు జమ చేసినట్లు తెలిసింది. సర్వే పూర్తయిన తర్వాత ఆయా మండలాల ఎంపీడీవో అకౌంట్లో జమ చేసిన అనంతరం ఎన్యుమరైటర్లకు డబ్బులు అందజేస్తారని పేర్కొన్నారు. ఆ తరువాత వివరాలను సేకరించి ఈ కుబేరు నగదును జమ చేసేందుకు చర్యలు చేపట్టారు. ఈ తతంగం అంతా పూర్తయి సుమారు ఐదు నెలలు కావస్తున్న ఇంతవరకు ములుగు జిల్లాలో ఎన్యు మరేటర్ల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదు. తాము ఎంతో శ్రమకోర్చి సమగ్ర కుటుంబ సర్వేను విజయవంతం చేసినప్పటికీ ఎలాంటి ఫలితం లేకుండా పోయిందని ఎ న్యూమ రేటర్లు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి వెంటనే డబ్బులు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు కోరుతున్నారు. ఎన్యుమరేటర్లు సమగ్ర సర్వే వివరాలు... సమగ్ర కుటుంబ సర్వే కు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి ములుగు జిల్లాలో వెంకటాపూర్ మండలానికి 95 ఈ బీ లు ఉండగా 81 మంది ఎన్ని మరేటర్లు 9 మంది సూపర్వైజర్లను కేటాయించారు. వీరు మొత్తం 11077 ఇండ్లు సమగ్ర సర్వే చేయడం జరిగింది. గోవిందరావుపేట మండలంలో 101 ఈబీఉండగా 77 మంది ఎన్యుమరేటర్లు ఏడుగురు సూపర్వైజర్లను కేటాయించారు. వీరంతా కలిసి పదివేల 10114 ఇండ్లను సర్వే చేశారు. తాడ్వాయి మండలంలో 110 ఈబీలు ఉండగా 67 మంది ఎన్ని మరేటర్లు 9 మంది సూపర్వైజర్లను అలట్ చేయగా 9379 ఇండ్లను




సర్వే చేశారు. ఎటునాగారం మండలంలో 14 ఈబీలు ఉండగా 64 మంది ఎన్యు మారేటర్లు, 7 సూపర్వైజర్ లను కేటాయించి 9379 ఇండ్లను సర్వే చేశారు. కన్నాయి గూడెం మండలంలో 40 యొక్క ఈవీలు ఉండగా 32 మంది ఎన్ని మెటర్లు నలుగురు సూపర్వైజర్లను కేటాయించగా 4173 ఇండ్లను సర్వే చేశారు. మంగపేట మండలంలో 124 టీవీలు ఉండగా 104 మంది, 10 మంది సూపర్వైజర్లను కేటాయించగా 14,979 ఇండ్లను సర్వే జరిపారు. వెంకటాపురం మండలంలో 146 ఈవీలు ఉండగా 75 మంది ఎన్ని మరేటర్లు ఆరుగురు సూపర్వైజర్లను కేటాయించగా 1072 ఇండ్లను సర్వే చేపట్టారు. వాజేడు మండలంలో 105 ఈవీలు ఉండగా 65 మంది న్యుమరేటర్లు ఆరుగురు సూపర్వైజర్ల కేటాయించగా 8603 ఇండ్లను సమగ్ర సర్వే చేశారు. ములుగు జిల్లాలో మొత్తము 1005 ఈబీ లు, 713 ఎన్యుమరేటర్లు, 74 మంది సూపర్వైజర్లు, 97552 ఇండ్లు సర్వే జరిపారు.

# 51 ఎకరాల కేన్ ప్రాంతాన్నిఖికన్సర్వేషన్ రిజర్వు జోన్ఖి గా ప్రకటించాలి

వెంకటాపూర్, మార్చి 5, ప్రభాతవార్త



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట శివారులో ఉన్న 51ఎకరాల కేన్ ప్రాంతాన్నిఖికన్సర్వేషన్ రిజర్వు జోన్ఖి గా ప్రకటించాలని వృక్షశాస్త్రవేత్త, కేన్ మాన్ అఫ్ తెలంగాణ డా. సుతారి సతీష్ డిమాండ్ చేశారు. అధికారుల అలసత్వంతో కొన్ని దశాబ్దాలుగా రక్షణకు నోచుకోని ఈ ప్రాంతంపై ఇప్పటికైనా దృష్టిపెట్టి, అట్టి విలువైన జీవవైవిధ్య ప్రాంతాన్ని రక్షించి భావితరాలకు అందించాలని కోరారు. ఇందులో భాగంగానే, పీసీసీఎఫ్, ములుగు జిల్లా కలెక్టర్, ఐ జి (ఫారెస్ట్స్), వైల్డ్ లైఫ్ విభాగం, అటవీ పర్యావరణ శాఖా మాత్యులు, అటవీ పర్యావరణ శాఖా ప్రిన్సిపాల్ సెక్రటరీ, జీవవైవిధ్య మండలి కార్యదర్శి, సిసిఎఫ్, డిఎఫ్ఓ, లకు పూర్తి వివరాలతో లెటర్స్ అందజేయడం జరిగిందని తెలిపారు. 51 ఎకరాల కేన్ ప్రాంతాన్నిఖికన్సర్వేషన్ రిజర్వు జోన్ఖి గా ప్రకటిస్తూ, ఆ ప్రాంతంలో ఖికేనోపి వాక్ఖి పేరుతో టూరిజం స్పాట్ గా అభివృద్ధి చేయాలని అధికారులను కోరడం జరిగింది.

# కరాటే పోటీలో పసర పాఠశాల విద్యార్థుల ప్రతిభ

గోవిందరావుపేట ప్రభాతవార్త

పసర జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి. శ్రీనివాస్ తెలిపారు. సూర్యా షోటోకాన్ రాష్ట్రస్థాయి కరాటే టోర్నమెంట్ ను ములుగు జిల్లా మేడారం గ్రామంలోమాస్టర్ పాయం సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, పోటీలలో కరాటే కటాస్కలర్ బెల్ట్ సీనియర్ విభాగంలో పాపన రశ్మిత,ముంద్రాతి సాయి చందన,దాసగాని శ్రావ్య, పసుమర్తి వైష్ణవి లు ప్రథమ స్థానంలో నిలిచారని అన్నారు. వైట్ బెల్ట్ విభాగంలో, అబ్బోజు చాతుర్య,సర్కార్ వర్షలుప్రథమ స్థానంలోనిలిచారు. వైట్ బెల్ట్ బాలుర సీనియర్ విభాగంలో. గొంది దీక్షిత్ ప్రథమ స్థానంలో నిలువ గా వైట్ బెల్ట్ జూనియర్ విభాగంలో వర్ధం మనోజ్, పొన్నం భాస్కర్ లు ప్రథమస్థానంలో ప్రతిభ కనబరిచారని అన్నారు. అదేవిధంగా ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ ప్రదర్శించుటకు కారణమైన శిక్షకులు గొంది మొగిలి ని మరియు విద్యార్థిని విద్యార్థులను పసర పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వి శ్రీనివాస్ , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ ముద్దబోయిన సువర్ణ , పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు కాట్రగడ్డ సతీష్ కుమార్ ,ప్రధాన కార్యదర్శి బొబ్బా క్రాంతికుమార్ ఉపాధ్యాయ బృందం అభినందించారు



## ఆదివాసీ సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా విస్తృత స్థాయి సమావేశం..

సోయం కామరాజు అధ్యక్షతన మార్చి 17న సమావేశం..



**ములుగు జిల్లా క్రైమ్,ప్రభాతవార్త** ఐదో షెడ్యూల్ ప్రాంతం లో ఆదివాసీల స్వయం పాలనకు ఉద్యమించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్య క్షులు సోయం కామరాజు అన్నారు. కట్టం నర్సింహా రావు అధ్యక్షతన బుధవారం ఏటూరునాగారం ఐటీడీ ఏ ప్రాంగణంలో ఏ ఎస్పీ జిల్లా స్థాయి సమావేశం జరిగింది. మార్చి 17 న వాజేడు మండలం లోని బొగత జలపాతం వద్ద సంఘ సమావేశం జరుగనున్నట్లు తీర్మానం చేసినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోయం కామరాజు మాట్లాడుతూ ఐదో షెడ్యూల్ భూభాగంలో ఆదివాసులు అభివృద్ధి కి నోచుకోవడం లేదన్నారు. విద్యా వైద్యం అందని ద్రాక్ష గా మారిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదిమ తెగలను విస్మ రిస్తున్నాయని మండిపడ్డారు. వలసల ఎటువంటి నియంత్రణ చర్యలు చేపట్టడం లేనందున ఇది భవిష్యత్ లో ఆదిమ తెగలకు ప్రమాదం గా మారే ప్రమాదం పొంచి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వయం పాలన ద్వారానే ఆదిమ తెగల అభివృద్ధి, భద్రత ఉంటుందని వివరించారు. స్వయం పాలనా దిశగా ఆదివాసీలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. గిరిజన చట్టాలు అమలుకు నోచుకోక పోవడానికి పాలకుల ఉదారవాద విధానాలే కారణం అన్నారు. సంఘ బలోపేతానికి ప్రతి ఒక్కరు ప్రజల్లోకి వెళ్లాలని కార్యకర్తలకు తెలిపారు. సమావేశానికి ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఈసాల సురేష్, జాతీయ ఉపాధ్యక్షులు ఉయిక శంకర్, ఎస్పి జిల్లా నాయకులు ఇర్ప రాజు, సున్నం సూరిబాబు ఉ యిక గోపి, కట్టం నరసింహారావు, బొగ్గుల నారాయణ, పోలబోయిన కృష్ణారావు, శ్యామల వెంకటేశ్వర్లు ,వంశీ, నూపా శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు..

## మండలంలో పరీక్ష కేంద్రం వద్ద కఠిన బందోబస్తు.

పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్.



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ప్రారంభం కావడంతో, పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్ పరీక్ష కేంద్రం వద్ద కఠిన బందోబస్తు ఏర్పాటు చేశారు. బుధవారం నుండి ఉదయం 9 గంటల లోపు పరీక్ష కేంద్రంలోకి రావాలని, 12 గంటల వరకు పరీక్షలు ముగిస్తాయని, ఈనెల 20వ తేదీ వరకు ఇంటర్ పరీక్షలు కొనసాగుతాయని, ప్రభుత్వ జూనియర్ కళాశాల చీఫ్ సూపర్డెంట్ వెంకన్న తెలిపారు. అదేవిధంగా స్థానిక తాహసిల్దార్ సృజన్ కుమార్ పరీక్ష కేంద్రంలో తనిఖీలు నిర్వహించారు. ఇంటర్ పరీక్ష కేంద్రం వద్ద ఎలాంటి అంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్ పరీక్ష కేంద్రం చుట్టూ ప్రత్యేక భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని అన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న దృష్ట్యా , పై అధికారుల. ఆదేశానుసారం, ఎస్ఐ కమలాకర్ , పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించి, కళాశాల చుట్టూ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా, చుట్టూ 100 మీటర్ల మీద , జన సమూహం లేకుండా భారీ భద్రత చేపట్టారు, పరీక్షా కేంద్రంలోకి వెళ్లి విద్యార్థులను , సెల్ ఫోన్లు, చేతి గడియారాలు, లాంటి పరికరాలు లోనికి తీసుకొని వెళ్లకుండా , పరీక్షా కేంద్రంలోకి వెళ్లే విద్యార్థులని అధికారులు సూక్ష్మంగా పరీక్షించి లోపలికి పంపారు. పరీక్ష కేంద్రం వద్ద పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ , ప్రత్యేక దృష్టి సారించారు, ముందస్తు గా, గ్రామంలో జిరాక్స్ సెంటర్లు , మూయించారు, పరీక్షా కేంద్రం వద్ద పసర సెకండ్ ఎస్ఐ ఎర్రయ్య, పోలీసు సిబ్బంది బందోబస్తులో పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలు తహశీల్దార్ తనిఖీ

విద్యార్థులు ధైర్యంగా పరీక్షలు రాయాలి,

ఉపాద్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించాలి.

**తాడ్వాయి ప్రభాతవార్త (మార్చ౦5)** ఇ౦౦ర్ పరీక్షలు రాసె విద్యార్థులు ధైర్యంగా రాయలని డిప్యూటి తహశీలాదా సురేష్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో ఇంటర్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభం అయ్యాయి. మండలకేంద్రంలోని కళాశాల్లో ఈపరీక్షలు నడుస్తున్నాయి. మండలం పరిదిలోని కాటాపురం, నార్లాపురం, లింగాల,



మేడారం, బీరెల్లి,తాడ్వాయిలోని ఏ జి సి కళాశాల విద్యార్థులు ,పరిదిగ్రామాల నుంచి వచ్చిన విద్యార్థులు ఈకళాశాల్లో చదువుతున్నారు. ఒకరోజుముందుగానే విద్యార్థులకు, ఉపాద్యాయులకు అవగాహన కల్పించారు. స్తానికడిప్యూటి తహశీల్దార్ కళాశాలను సందర్శించి పరశీలించారు. కళాశాలలోని అన్ని గదులలో సౌకర్యాలు తాగునీరు, కరెంట్, పారిశుద్యం ఏవిదంగా ఉందొ చూశారు. మెడికల్ కిట్లు అందుబాటులో ఉన్నాయా? మెడికల్ సిబ్బందిని అప్రమత్తం చేశారు. పరీక్షలకు డ్యూటీలు పడిన అద్యాపకులను పరశీలించారు. పరీక్షలకు ఇంచార్జీగా హజరైన ప్రన్సీపాల్ తొమాట్లాడారు. అన్ని ఏర్పాట్లు సక్రమంగానె ఉన్నట్లు, అందరు విద్యార్థులు హజరయ్యారా లేదా అనేవిషయన్ని అడిగితెల్సుకున్నారు. మిగతా కళాశాలల ప్రిన్సిపాల్ కూడ పరీక్షలపై అడిగితెల్సుకున్నారు. విద్యార్థులు అందరు హజరయ్యారు.పరీక్షలు సబభుగానే జరుగుతున్నాయి. ప్రభుత్వం కల్పించిన వెసులుబాటును విని యేగించుకుంటున్నారు.ఇంటర్ పరీక్షలు రాసె విద్యార్థులకు మంత్రి సీతక్కకృషితొ కల్పించిన వెసులుబాటు వలన విద్యార్థుల భవిషత్తులొ ధైర్యం అనేది కలిగిందని తల్లిదండ్రులు, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ధ్యానోత్సవం కరపత్రం ఆవిష్కరణ

ఉచిత ధ్యాన శిక్షణను సద్వినియోగం చేసుకోండి.

ఏటునాగారం సి.ఐ. అనుముల శ్రీనివాస్ ఎస్ఐ తాజుద్దీన్.



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం:** మండల కేంద్రంలో శ్రీ సాయిబాబా దేవాలయం ఆధ్వర్యంలో హార్ట్ ఫుల్ నెస్ సంస్థ మరియు శ్రీ రామచంద్ర మిషన్ సహకారంతో ఏటూరునాగారం సాయిబాబా దేవాలయంలో మార్చి 8,9,10.తేదీలలో సాయంత్రం 6.30 నిముషాలనుండి 7.30నిముషాల వరకు ధ్యానం తో పాటు యోగ ఉచిత శిక్షణ శిబిరం సందర్భంగా కరపత్రమును ఏటూరునాగారం సీఐ అనుముల శ్రీనివాస్ తో పాటు ఎస్ఐ తాజుద్దీన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ అనుముల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మన శరీరాన్ని గాని మనసుకు గాని యోగ మరియు ధ్యానము అత్యవసరమని తెలియపరచడం జరిగింది. ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ తనకి ఈ సంస్థ పై పూర్తి గా అవగాహన ఉంది అని మరియు తను ఒక నెల రోజులు కన్హా శాంతి వనంలో ఆనందంగా గడిపారని తెలియపరిచారు.. సాయిబాబా దేవాలయం కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ మాట్లాడుతూ సాయిబాబా దేవాలయంలో ఉచిత శిక్షణ శిబిరంలో భాగంగా ప్రాణాయామం ముద్రలు ఒత్తిడిని తగ్గించుకునే విధానాలు విధానాలపై ప్రత్యేక శిక్షణ ఉంటుందని కాబట్టి ప్రతి ఒక్కరు కూడా ఈ మూడు రోజులు పాటు పాల్గొని ఈ సదా అవకాశాన్ని ఉపయోగించుకోగలరు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అబ్జల్ పాషా, దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ పర్వతాల కుమార్ స్వామి, కార్యదర్శి బస్సు సతీష్ కుమార్, కోశాధికారి వెంకట్రావు, ములుగు జిల్లా కోఆర్డినేటర్ ఓ. శ్రీనివాస్, అబ్బోజు రాజేంద్ర చారి, సి సుహాసిని, పి నరేష్, గంగాధర చారి తదితరులు పాల్గొన్నారు

# ఏటూరునాగారం వార్త

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన సదస్సు

ప్రభాతవార్త ఏటూర్ నాగారం:



స్థానిక పి ఆర్ ఆర్ యూనిటీ అండ్ చారిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎడ్యుకేషనల్ కౌన్సిలర్ డాక్టర్ బరుపాటి గోపి ఆధ్వర్యంలోఈనెల 20 తారీకు నుండి పదవ తరగతి పరీక్షలపై విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేస్తూ ఉత్తమ ప్రతిభ కనబరచి ఉత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంగా స్ఫూర్తి కార్య క్రమంలో భాగంగా పరీక్షలపై అవగాహనకల్పించారు ఈ సందర్భంగా విద్యార్థులు పరీక్షలను ఏ విధంగా వ్రాయాలి ,ప్రశ్నా పత్రాన్ని ఏ విధంగా అర్థం చేసుకోవాలి, సమయాన్ని ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలి ,అనే అంశాల మీద మరియు ఒత్తిడి నాకు గురికాకుండా పరీక్షలు ప్రశాంతంగా వ్రాయడానికి మెలకువలు ఎడ్యుకేషనల్ కౌన్సిలర్ డాక్టర్ బరుపాటి గోపి మరియు అంబటి శ్రీధర్ రాజు విద్యార్థులకు క్షుణ్ణంగా తెలిపారు,విద్యార్థులలో మానసిక ధైర్యాన్ని నింపి పరీక్షల సమయంలో ఏ విధంగా ఉండాలో తెలియజేసి జవాబులు రాయడంలో సూచనలు సలహాలు తెలియజేసినారు అనంతరం పి ఆర్ ఆర్ యూనిటీ అండ్ చారిటీ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు మదుగురినాగేశ్వరరావు మాటా డుతూ ఈ కార్యక్రమంవిద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు దోహద పడుతుందని ఆకాంక్షించారు పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పి ఆర్ ఆర్ ట్రస్ట్ ద్వారా ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు ఈ కార్య క్రమంలో మండల విద్యాశాఖ అధికారి మల్లయ్య పాఠశాల ప్రధానో పాధ్యాయులు సాంబశివరావు ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## తృటిలో తప్పిన ప్రమాదం...

వీల్ బోల్ట్ విరిగి రహదారిపై నిలిచిన పల్లె వెలుగు బస్సు..

బస్సులో 40 మంది ప్రయాణికులు..

**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం)ప్రభాతవార్త,** మన్యం ప్రాంతంలో ధ్వంసమైన రోడ్లతో ప్రభుత్వ ప్రైవేటు వాహనాలలో ప్రయాణిస్తున్న ప్రయా ణికులకు నరకయాతన తప్పడం లేదు. ములుగు జిల్లా వెంకటాపురం మండలం పాత్రపురం పరిసరాలలో ఉన్న బల్లకట్టు బ్రిడ్జి దగ్గర భద్రాచలం నుండి వెంకటాపురం వస్తున్నా




పల్లెవెలుగు బస్సు వెనుక చక్రం వీలుబోల్ట్ విరిగి బస్సు చక్రం ఊడిపోయిన ఉదంతం రోడ్ల దుస్థితికి అద్దం పడుతుంది. సుమారు 40 మంది ప్రయాణికులు ఈ ఘటన జరిగిన సమయంలో బస్సులో ఉన్నారు. త్రుటిలో వారంతా ప్రాణాపాయం నుండి తప్పించు కున్నారు. ఆకస్మికంగా జరిగిన ఈ ప్రమాదంతో ప్రయాణికులు భయ భ్రాంతులకు గురైనారు. రెండు సంవత్సరాలనుండి రోడ్డు కాంటాక్టర్ రోడ్డు పోయాకుండ కాలయాపన చేస్తు నిర్లక్షయం చేస్తున్నా.. అధికారులకు, ప్రజాప్రతినిధులకి ఎన్నో సార్లు ప్రజలు మోర పెట్టుకున్నా స్పందించడం లేదంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# నకిలీ పురుగు మందులు విక్రయిస్తున్న ముఠా అరెస్టు

## 34 లక్షల విలువగల నకిలీ మందులు 02, కార్లు 06సెల్ఫోన్లు స్వాధీనం చేసుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

వరంగల్ క్రైమ్, ప్రభాతవార్తవరంగల్

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్నదాతలను మోసం చేస్తూ పెద్ద మొత్తంలో నకిలీ పురుగు మందులను విక్రయిస్తున్న ఐదుగురు సభ్యుల ముఠాను టాస్కోఫోర్స్ పోలీసులతోపాటు మట్టెవాడ పోలీసులు వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా అరెస్టు చేసారు. వీరి నుండి సుమారు సుమారు 34 లక్షల రూపాయల విలువగల వివిధ కంపెనీల పేర్ల కలిగి వున్న నకిలీ పురుగు మందులతో పాటు, రెండు కార్లు, ఐదు సెల్ఫోన్లు, నకిలీ పురుగు మందు లేబుల్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టు సంబంధించిన వివరాలను వరంగల్ పోలీస్



కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడించారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో పిల్ల నాగవెంకట రంగారావు (41) కుషాయిగూడ హైదరాబాద్, ముద్దంగుల ఆదిత్య (32) లక్షీకాపూల్ హైదరాబాద్, కాట్రగౌడ భాస్కర్ రెడ్డి (34) కురుగోడు బళ్లారి జిల్లా కర్ణాటక రాష్ట్రం. పిట్ల నవీన్ (30) హైదారాబాద్, దూదిమెట్ల శ్రీధర్ (30) ఇందిరమ్మ కాలనీ మిర్యాలగూడ చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. రెండు రోజుల క్రితం టాస్క్ ఫోర్స్, మట్టెవాడ పోలీసులు వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా వరంగల్ గోపాలస్వామి గుడి ప్రాంతంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా పోలీసులు అనుమానస్పదంగా ఉన్న ఒక కారు తనిఖీ చేయగా అకారులో పురుగు మందల డబ్బాలను గుర్తించి పోలీసులు కారులో వున్న నిందితుల్లో ఒకడైనకాట్ర గౌడ భాస్కర్ రెడ్డిని అదుపులోకి తీసుకొని విచారించగా నిందితుడు నకిలీ పురుగు మందులను విక్రయిస్తున్నట్లుగా పోలీసుల ఎదుట అంగీకరించాడు. దీంతో మట్టెవాడ పోలీసులు కేసు నమోదు చేసుకొని తదుపరి విచారణ నిమిత్తంగా నిన్నటి రోజున నిందితుడు కాట్ర గౌడ భాస్కర్ రెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు టాస్కోఫోర్స్, మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా హైదరాబాద్లోని చర్లపల్లి ప్రాంతంలోని నిందితుల గోడౌన్ పై దాడి చేసి మిగితా నలుగురు నిందితులతో పాటు బెయర్, టాటా, కోర్టెవాతో మరో నాలుగు కంపెనీల పేర్లతో నకిలీ పురుగు మందులు, గడ్డి మందులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు నిందితులను విచారించగా పురుగు మందులకు అవసరమైన ముడి సరుకులను కోనుగోలు చేసిన డిమాండ్ వున్న కంపెనీ పేర్లతో నకిలీ పురుగుల, గడ్డి మందులను తయారీ చేసి రైతులను మోసం చేసున్నట్లుగా నిందితులను అంగీకరించినట్లు తెలిపారు. పోలీసులు అరెస్టు చేసి నకిలీ పురుగు, గడ్డి మందులు, లెబుల్స్ను స్వాధీనం చేసుకున్నారు.

# విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ..

నడికూడ,మార్చి5,ప్రభాతవార్త :

విద్యార్థులు చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని కౌకొండ జిల్లా పరిషత్ హైస్కూల్ (ఇంచార్జ్ )ప్రధానోపాధ్యాయుడు విజయ్ కుమార్ అన్నారు. బుధవారం పాఠశాలలో నిర్వహించిన బాలల బాలికలను పురస్కరించుకుని విద్యార్థులకు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి అందరిని ఆకట్టుకున్నారు. కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఉంటే జీవితంలో సాధించలేనిది ఏదీ ఉండదని విద్యార్థుల్లో దాగి ఉన్న సృజ నాత్మకత వెలికి తీసేందుకు ఇలాంటివి ఉపయోగపడతాయని ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేందర్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రమేష్,మనోహర్,లావణ్య ఉన్నతపాఠశాల ఉపాధ్యాయినులు సునీత,సఫీయాబేగం పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు



# బిజెపి గెలుపు తెలంగాణకు మలుపు:

## బిజెపి నాయకులు మాచ ర్ల

భీమదేవరపల్లి మార్చి 5 ప్రభాతవార్త:



ఎమ్మెల్సీలను బిజెపి కైవసం చేసుకోవడం తెలంగాణకు మలుపు అని జిల్లా బిజెపి నాయకులు మాచర్ల కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం రోజున ప్రభాతవార్తతో వారుమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీలను కైవసం చేసుకోవడంతో తెలంగాణ రాష్ట్రంలోని రాజకీయ అధ్యాయం మారిందని పట్టభద్రులకు శిరసు వంచి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. అధికార దుర్వినియోగం చేస్తూ గెలుపొందాలని పార్లమెంట్ ఎన్నికల మొదలుఎమ్మెల్సీ ఎన్నికల వరకు మెజార్టీ గెలుపొందాలని చూసిన బిజెపి పార్టీ నిజాయితీగా నిక్కొచ్చుగా అధిక మెజార్టీతో గెలిచిన ఎంపీ బండి సంజయ్, తో పాటు ఎమ్మెల్సీలు గెలవడం చెంపపెట్టు అని అన్నారు. రాబోవు స్థానిక ఎలక్షన్లో బిజెపి అఖండ విజయం సాధిస్తుందని జోష్యం చెప్పారు. ఎమ్మెల్సీ పదవులను బిజెపి పట్టం కట్టడం ఉపాధ్యాయులకు పట్టభద్రులకు మరోసారి శిరసు వంచి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు

# విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులను సత్వరమే పూర్తి చేయాలి.

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పదవ తరగతి ఫలితాలు 100 సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మండల విద్యా



శాఖ అధికారులు హెడ్మాస్టర్ లతో కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సబ్జెక్ట వారీగా వెనుక బడిన విద్యార్థుల జాబితాను తీసుకొని ఆయా సబ్జెక్ట లో ఉత్తీర్ణత సాధించేందుకు చేపట్టవలసిన అంశాల పై సమీక్షించారు. విద్యార్థుల పట్ల వ్యక్తిగత శ్రద్ధ చూపాలని పరీక్షా సమయం సమీపిస్తున్నందున గత నాలుగైదు సంవత్సరాలుగా నిర్వహించిన వార్షిక ప్రశ్న పత్రాలను తీసుకొని అందులో కామన్ గా ఉన్న ప్రశ్నలకు సమాధానాలు తెలియజేయాల న్నారు. విద్యార్థులు ఆరోగ్యముపట్ల మానసికంగా దృడంగా ఉన్నప్పుడు విద్య పట్ల ఆసక్తి చూపుతారని ఆ దిశగా అధికారులు కృషి చేయాలన్నారు. అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాల పనుల ప్రగతిని సమీక్షిస్తూ పనులు వేగవంతం చేయాలన్నారు. పూర్తిచేసిన పనులకు నిధులు చెల్లింపు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ , అకడమిక్ మానిటరింగ్ అధికారి బొమ్మన బోయిన శ్రీనివాస్ , జిసిడిఓ గౌసియా బేగం, ప్లానింగ్ సెక్టోరల్ అధికారి తోట రాజు మరియు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నర్మెట, మార్చి 5 ప్రభాతవార్త :

మండలంలోని మచ్చుపాడు కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నాగపురి గట్టయ్య 80 సంవత్సరాలు అనారోగ్యంతో హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. కాగా ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఫరీదుల యాదయ్య బుధవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూపాయలు ఐదువేలు ఆర్థిక సహాయం అందజేశారు పరామర్శించిన వారిలో సీనియర్ నాయకులు గొల్లపల్లి కుమారస్వామి భూక్య జయరాం వరిధంలలింగరాజు బుర్ర రాజు నరేష్ అంజయ్య సాయన్న లక్ష్మీనారాయణ చంద్రయ్య బుచ్చయ్య ప్రసాద్ యాదగిరి నిఖిల్ పాల్గొన్నారు



# నిరంతర విద్యుత్ కోసం ట్రాన్స్ఫార్మర్ల చార్జ్

జనగామ టౌన్, మార్చ్ 5 ప్రభాతవార్త :

సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా రాబోయే వేసవి కాలంలో ఎలాంటి సమస్యలు రాకుండా గృహ వినియోగదారులు, వాణిజ్య వినియోగ



దారులకు నిరంతర విద్యుత్ సరఫరా కొరకు బుధవారం డివిజనల్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ రెడ్డి జనగాం టౌన్ 1 సెక్షన్ పరిధిలో నూతన 100రీజుతి (21వ వర్డ్ లో) మరియు 63(10వ వర్డ్ లో) ట్రాన్స్ఫార్మర్లను ఛార్జ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ వేణుగోపాల్ గారు, ఏఈ సౌమ్య గారు, మనోహర్ సబ్ ఇంజనీర్, వీరాంజనేయులు ఫోర్ మెన్, రవీందర్ ఎల్ఐ, రాంబాబు లి, రవీందర్ రెడ్డి లి, ప్రసాద్ లిలీ, రాజు లిలీ, రమేష్ తిలిలీ, విజయ్ తిలిలీ పాల్గొన్నారు

# అకుట్ అధ్యక్షులుగా ఆచార్య వెంకటరామిరెడ్డి

## జనరల్ సెక్రెటరీగా ఆచార్య ఎల్ పి రాజకుమార్

ఎడ్యుకేషన్ కేయు, మార్చ్ 5 ప్రభాతవార్త :

2025 - 27 రెండు సంవత్సరాలకు గాను కాకతీయ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ (అకుట్) ఎన్నిక పూర్తీ అయినట్టు రిటర్నింగ్ ఆఫీసర్ . ప్రణయ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు, అధ్యక్షులు గా ఆచార్య బి.



వెంకటరం రెడ్డి, ఉపాధ్యక్షులు గా ఆచార్య టి. సవితా జ్యోత్స్న (ఏకగ్రీవంగా), జనరల్ సెక్రటరీ గా డాక్టర్ ఎల్.పి.రాజ్ కుమార్, జాయింట్ సెక్రటరీ గా డాక్టర్ వి. రాము, కోశాధికారి గా డాక్టర్ డి.రమేష్ ఏకగ్రీవం గా ఎన్నిక అయినట్టు, వివిధ కళాశాల ల నుంచి కార్యవర్గ సభ్యులు గా డాక్టర్ ఎం. స్వర్ణలత, డాక్టర్ పి. వెంకటయ్య, డాక్టర్ షాయెదా, కే. సుమలత, ఎం. వేణుగోపాల్ రెడ్డి, ఆచార్య ఎస్. జ్యోతి, ఆచార్య పి. వరలక్ష్మి, డాక్టర్ ఈ. హరికృష్ణ ఉనట్టు తెలిపారు, నూతన కార్యవర్గం వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ను మర్యాద పూర్వకంగా కలిసారు, అడ్మినిస్ట్రేషన్ విభాగ సిబ్బంది అబినందించారు

# డాక్టర్ సంజీవ్ కు సత్కారం

ఎడ్యుకేషన్ కేయు, మార్చ్ 5 ప్రభాతవార్త:

కాకతీయ విశ్వవిద్యాలయం పూర్వ ఫార్మసి హాస్టల్ సహాయ సంచాలకులుగా( జాయింట్ డైరెక్టర్ గా) నియమింపబడిన ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల రాజనీతి శాస్త్ర విభాగం అధ్యాపకుడు డాక్టర్ సంజీవ్ ను బుధవారం సామాజిక శాస్త్ర విభాగాల అధ్యాపకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్ కుమార్, డాక్టర్ బిక్షపతి, డాక్టర్ శేషు, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ వీరస్వామి, డాక్టర్ ఐలేష్, చందూలాల్, డాక్టర్ చారి, డాక్టర్ హరి కుమార్ డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# గోవులను అక్రమంగా తరలిస్తే శిక్షలు కఠినం చేయాలి

### జిల్లా ఆర్ ఎస్ ఎస్ సంఘకర్త మందల వెంకటరమణ రెడ్డి

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

మూగ జీవాలను అక్రమంగా తరలిస్తే శిక్షలు కఠినం చేయాలని జిల్లా సీనియర్ ఆర్ ఎస్ ఎస్ సంఘకర్త మందల వెంకటరమణ రెడ్డి అన్నారు. రోజురోజుకు పెరుగుతున్న మూగజీవాల అక్రమ తరలింపుపై ఆయన స్పందిస్తూ మాట్లాడారు.. మూగ జీవాలను అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారని, ఇదొక వ్యాపారంగా మారిందని, అలాంటి అక్రమ రవాణాకు ప్రతి ఒక్కరూ అడ్డుకోవాలని అన్నారు. హిందువులు గోవులను దైవంగా భావించి పవిత్రంగా పూజిస్తారని, అలాంటి గోవులను పట్టణాలకు అక్రమ రవాణా చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని, శిక్షలను మరింత కఠినం చేయాలని అన్నారు. ఇటీవలే ములుగు జిల్లాలో వరుసగా రెండు రోజులుగా గోవులు తరలిస్తుండగా పోలీసులకు పట్టుబడ్డారని, ఎవరికి చిక్కకుండా ఇంకా ఎన్ని గోవులను అక్రమంగా తరలిస్తున్నారో.. అని ప్రశ్నించారు.



# ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

### విద్యార్థులకు తాగునీరు, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు

### పోలీసు భద్రతల మధ్య పరీక్ష: ఎస్సై సతీష్

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు బుధవారం నుంచి మొదలయ్యాయి. పరీక్ష కేంద్రాల వద్ద సందడి వాతావరణం నెలకొంది. బుధవారం నుంచి ఇంటర్ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి



మధ్యాహ్నం 12గంటల వరకు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రం వద్దకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉదయం 8 గంటలకే చేరుకున్నారు. ప్రతి విద్యార్థిని హాల్ టికెట్ తోపాటు క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే అధికారులు అనుమతించారు. 9 గంటలు సమయం దాటి 5 నిమిషాల వరకు ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను సైతం పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించారు. మొదటిరోజు ఇంటర్ పరీక్షకు 158 మంది విద్యార్థులు హాజరై తెలుగు, ఉర్దూ, సంస్క ృతం లాంగ్వేజ్ పరీక్ష రాసారు. ఇంటర్ పరీక్షల దృష్ట్యా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు తాగునీరు, ఆరోగ్య సంరక్షణ నిమిత్తం ఏఎన్ఎమ్, ఆశ వర్కర్ సదుపాయాలను కల్పించారు.

**సీసీ కెమెరాల పర్యవేక్షణలో..**

ఇంటర్ పరీక్షల దృష్ట్యా ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో బుధవారం వెంకటాపూర్ ఎస్సై జక్కుల సతీష్ భద్రతా నడుమ సీసీటీవీ పర్యవేక్షణలో పరీక్షలు ప్రారంభించారు. పరీక్షా కేంద్రం చుట్టూ పరిశీలించారు. పరీక్షా కేంద్రం చుట్టూ పోలీసు భద్రత బలగాలను పెంచారు. విద్యార్థులు కాపీయింగ్ కి పాల్పడకుండా చర్యలు తీసుకున్నారు. ఎలాంటి కాపీయింగ్ జరగకుండా చూసుకోవాలని, ఇతరులను పరీక్షా కేంద్రం వద్దకు అనుమతించకూడదని పోలీస్ సిబ్బందికి సూచించారు. పరీక్షా కేంద్రంలో మొబైల్ ఫోన్‌లు, స్మార్ట్ గడియారాలు, సాధారణ గడియారాలు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లను పరీక్షా హాల్ లోపలకు అనుమతించలేదు. విద్యార్థులు ఎలాంటి భయభ్రాంతులకు గురికావద్దని, ధైర్యంగా పరీక్షలు రాయాలని, ఆత్మవిశ్వాసంతో ఉండాలని, ఒత్తిడికి లోనకావొద్దని ఎస్సై సతీష్ సూచించారు.




# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళ పల్లి రమేష్ కి పితృయోగం...

### మంత్రి పొన్నం చరవాణి ద్వార పరామర్శ ..

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండలములోని జీలుగుల గ్రామానికి చెందిన నతగ్గల్లపల్లి లింగయ్య 72 ఏండ్లు ఇటీవలే లింగయ్య అనారోగ్యంతో గురి కాగా గత ఐదేళ్ల క్రింద తన రెండు నకడ్లు పొగ అప్పటినుండి ఆర్యోగ్యం సహకరించక బుదవారం రోజున మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు లింగయ్య మృతి బాధాకరం కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నం యువసేన నియోజకవర్గ నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ల పల్లి రమేష్ తండ్రి మృతి చెందడం భాదకరమని మండల నాయకులు గ్రామస్థులు తెలిపారు మృతికి సంతాపం తెలిపి నట్లు నమంత్రి పొన్నం ప్రభాకర్ తన చరవాని ద్వార రమేష్ కుటుంబాన్ని పరమర్శించినట్లు కుటుంబ సభ్యులు మీడియాకు వివరించారు.మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నియోజకవర్గ మండల నాయకులు మీడియా మిత్రులు వ్యక్తిగతంగా కలిసి సానుభూతి వ్యక్తం చేస్తున్నారు..

# సెయింట్ థామస్ (అల్టిట్యూడ్ ) పాఠశాలపై చర్యలు తీసుకోవాలి.....

### భాధితుని పేరెంట్స్ డిమాండ్

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రములో ఉన్న సెంట్ థామస్ (అల్ట్ ట్యుడ్) పాఠశాలలో జరిగిన ఘటన విద్యార్థి ప్రాణాల మీదికి వచ్చిన ఘటన చోటుచేసుకుంది వివరాలకు వెళితే ధామెర గ్రామానికి చెందిన అల్లేపు శ్రీనివాస్. పద్మ కుమారుడు అల్లెపు. అంజి అల్టిట్యూడ్ పాఠశాలలో 7వతరగతి చదువుతున్న క్రమములో ఫిబ్రవరి లో విద్యార్థులతో ఆటలడుచున్న



క్రమములో ఎదుటి వ్యక్తి తో కబడ్డీ ఆడాగ తోటి విద్యార్థిని కాలుతో తన్నగా ఆల్లేపు అంజ్జి కి ఒక బౌలు (గుడ్డుకు) తాకి ఇన్ఫెక్షన్ కాగా పాఠశాలలో చదువుచున్నా అంజ్జికి ఇన్ఫెక్షన్ అయిందని డాక్టర్లు తెలుపగా ఒక బౌలు పూర్తిగా దెబ్బతిందని తెలపడంతో కుటుంబ సభ్యులు కంగు తిన్నారు.అదే విధంగా హుజురాబాద్ మల్కనూర్ పలు హాస్పటల్ కు తిరిగి 70 నుండి 80వెయిల రూపాయలు ఖర్చు చేసినప్పటికీ నా కుమారుడు భాగు కాలేదని అన్నారు ఇంత ఖర్చు అయినా పాఠశాల యాజమాన్యం కార్తీక్ రావు కేవలము20వెలు మాత్రమే ఇంచ్చి నన్ను నాకుటుంబన్ని బజార్ల పాలు చేసిండని అన్నారు ఈ విషయం పై పాలు మారులు పాఠశాలకు పోయి తెలుపగా పట్టింపు లేకుండ్డ పోతున్నారని శ్రీను అన్నారు నాకుమారుడు ప్రాణాపాయ స్థితిలో ఉండగా ఇప్పటివరకు కార్తీక్ రావు పరమర్శించలెదని అన్నారు నాకుమారుని భాద చూడలేక బుదవారం రోజున గ్రామానికి వచ్చిన సెయింట్ థామస్ (అల్టిట్యూడ్ ) పాఠశాల బస్సును ఆపి వేయడం జరిగిందని ఈ సంధర్భంగా శ్రీనివాస్ తెలిపారు ఈ సంధర్భంగా గ్రామస్థులు ఎస్సై ప్రవీణ్ కుమార్ తో పోన్లో తెలిపగా ఏదైనా సమస్య ఉంటే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి సమస్యను పరిష్కరించుకోవాలని పాఠశాల యాజమాన్యం తో మరియు విద్యార్థి తల్లి నతడ్రి తో తెలిపి సమస్య మార్గాలని వేతు కోవాలని ఈ సంధర్భంగా ఎస్సై ప్రవీణ్ కుమార్ అన్నారు




# మహిళా ఉద్యోగులు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి.

### ఉద్యోగులు ఆరోగ్యాన్ని నిర్లక్షయం చేయొద్దు ఆరోగ్యం మన అదుపులోనే ఉంచుకోవాలి.

### ఆరోగ్యంతోనే మెరుగైన సేవలు అందించవచ్చు

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శార ద

*వరంగల్ కలెక్టరేట్ మార్చి 05 ప్రభాతవార్త:*

మహిళలు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్యసారద తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెడికోవర్ హాస్పిటల్స్ వరంగల్ వారి సౌజన్యంతో ఏర్పాటుచేసిన హెల్త్ క్యాంప్ కు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంబించారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఆదివారం సెలవు ఉంటుంది అయినప్పటికీ, మహిళలకు సెలవు అనేది ఉండదని తెలిపారు. నిరంతరం కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం, శాఖ పరమైన అభివృద్ధి లో భాగంగా ఒక మహిళ నిరంతరం, అహర్నిశలు కృషి చేస్తూ ఉంటుందని జిల్లా కలెక్టర్ అన్నారు. స్ట్రెస్ అనేది మహిళలకే కాదు పురుషుల్లో కూడా ఉంటుందని, పురుషులకు కూడా హెల్త్ క్యాంప్ అవసరమని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గుర్తు చేశారు. మన ఆరోగ్యం మన చేతుల్లో ఉంటుందని మనకోసం మనం ఆలోచించినప్పుడే ఆరోగ్యంగా ఉండగలుగుతామని ఈ సందర్భంగా మహిళలకు సూచించారు. అనంతరము అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ గతంలో కంటే ప్రస్తుత పరిస్థితులలో ప్రతి ఉద్యోగి పరిస్థితుల ప్రభావం వలన ఎన్నో టెన్షన్స్ కి గురవుతారని తెలిపారు. వాటిని అధిగమించాలంటే మోటివేషనల్ క్లాస్ తప్పనిసరి అని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నమనేని జగన్ మోహన్ రావు మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు వృత్తిపరమైన బాధ్యతలతో పాటు కుటుంబ బాధ్యతల వలన తమ ఆరోగ్యాన్ని నిర్లక్షయం చేస్తారని, ప్రతి మహిళ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి, ప్రతి 6 నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. టీజీవో అసోసియేషన్ మహిళా అధికారుల సంక్షేమానికి ప్రత్యేకంగా మహిళ విభాగాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ హెల్త్ క్యాంప్ లో జిల్లా కలెక్టర్ సత్య సరదా కూడా తన ఆరోగ్యాన్ని పరీక్షించుకోవడం జరిగింది. క్యాంపులో డాక్టర్ మోనిక రాజ్ గైనకాలజిస్ట్, కార్డియాలజిస్ట్ డాక్టర్ షఫీ, ఉద్యోగులకు స్ట్రెస్ మేనేజ్మెంట్ పై అవగాహన కల్పించారు. ఈ హెల్త్ క్యాంపులో బీపీ, షుగర్, ఈ సి జి, పాప్ స్మియర్ టెస్టులు నిర్వహించారు. హెల్త్ క్యాంపుకు పెద్ద సంఖ్యలో మహిళ ఉద్యోగులుపాల్గొని వారి ఆరోగ్య పరిస్థితిని పరీక్షించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి గారు, నర్సంపేట ఆర్డిఓ ఉమారాణి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ కౌసల్య దేవి, డిపిఓ కల్పన, వివిధ శాఖల జిల్లా అధికారులు, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు రాంరెడ్డి కార్యదర్శి ఫణి కుమార్, సహ అధ్యక్షుడు అనురాధ, నీరజ, హనుమకొండ కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, రాజేష్ కుమార్, ట్రెస్సా జిల్లా అధ్యక్షులు తాసిల్దార్ రాజకుమార్, నాన్ గెజిటెడ్ సంఘం అధ్యక్షులు రామ్ కిషన్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

# ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలనలో పురోగతి అవసరం

### బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే

### ఎల్ ఆర్ ఎస్ పై అవగాహన కోసం ప్రధాన, సర్కిల్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ ల ఏర్పాటు...

### వార్డు ఆఫీసర్ ల వారిగా పూర్తి చేసిన దరఖాస్తుల పై సమీక్ష

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలనలో పురోగతి అవసరం అని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. క్షేత్ర స్థాయి లో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన పురోగతి పై బుధవారం ప్రధాన కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటివరకు పూర్తి చేసిన ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన పురోగతిని సమీక్షించి ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన లో వేగం పెంచాల్సిన అవసరం ఉందని ప్రజలకు అవగాహన కల్పించడం కోసం బల్దియా ప్రధాన కార్యాలయం తో పాటు కాశీబుగ్గ ఖాజీపేట సర్కిల్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సి పి ని ఆదేశించారు. వార్డు ఆఫీసర్ లు ప్రతి రోజు 50 దరఖాస్తులను పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని ఎల్ ఆర్ ఎస్ పై అవగాహన కోసం సర్వేయర్ ల సేవలు వినియోగించుకోవాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఏసీపీలు రజిత నస్రీన్ ఖలీల్ శ్రీనివాస్ రెడ్డి యేర్షద్ పాల్గొన్నారు.



# ఇంటర్ పరీక్షల సరళి పరిశీల జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

*జనగామ టౌన్, మార్చ్ 5 ప్రభాతవార్త :*

నేటి నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని బుధవారం పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో గల ప్రభుత్వ బాలికల జూనియర్ పాఠశాల/కళాశాలను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరుపై ఆరా తీశారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ



కెమెరాల పనితీరు, స్క్రైబ్ విధానం గురించి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రంలో తాగునీటి వసతి, మెడికల్ సిబ్బంది, మూత్రశాలలు అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. సరిపడా ఔషధాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్ లను అందుబాటులో ఉంచుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలను నిర్వహించాలని, పరీక్ష పూర్తైన వెంటనే జవాబు పత్రాలను పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత ప్రాంతాలకు తరలించాలని, ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిగేలా చూడాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే కేంద్రంలోకి అనుమతించాలని, ఎలక్ట్రానిక్ గడియారాలు, మొబైల్ ఫోన్ల వంటి ఉపకరణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని సూచించారు. ఈ తనిఖీలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జితేందర్ రెడ్డి, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ ప్రక్రియ షురూ

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ఎల్ఆర్ఎస్ కింద ప్లాట్ల క్రమబద్ధీకరణ ప్రక్రియను రాష్ట్ర పురపాలకశాఖ ప్రారంభించిందని , దానిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష తెలిపారు. నిషేధిత జాబితాలో లేని.... సర్వే నంబర్లలోని ప్లాట్లకు ఆటోమెటిక్ ఫీజు చెల్లింపు పత్రాల జారీ సోమవారం నుంచి మొదలుపెట్టిందని, ఏవైనా కారణాలతో దరఖాస్తులు తిరస్కారానికి గురైతే.. పునఃపరిశీలనకు అవకాశమిచ్చింది. దీంతో నాలుగేళ్లుగా ఎల్ఆర్ఎస్‌కు ఎదురుచూస్తున్న ప్రజలకు వెసులుబాటు లభించనుందన్నారు. ఈ నేపథ్యంలో...ఎల్ఆర్ఎస్ 25 శాతం రాయితీ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు . స్థలాల క్రమబద్ధీకరణ లో 25 రాయితీ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ప్రజలను ఆయన కోరారు. సంబంధిత సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఈ సేవలను పొందవచ్చునని, మార్చి 31 లోపు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సందేహాల నివృత్తికి జిల్లా కలెక్టరేట్లో సహాయ కేంద్రం నెంబర్ 9948187334, జనగామ పురపాలక సహాయ కేంద్రం నెంబర్ 8978207205 లో సంప్రదించవచ్చునని తెలియజేశారు. రేపు (గురువారం) ఉదయం 11 గంటలకు పురపాలక కార్యాలయం లో లిళిళీ ప్రక్రియ పైన అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు కలెక్టర్ తెలిపారు .సందేహాలు ఉన్న ప్రతీ ఒక్కరు ఈ అవగాహన కార్యక్రమానికి హాజరై నివృత్తి చేసుకోవచ్చన్నారు 25 రాయితీ ఇలా :ఎల్ఆర్ఎస్ ప్రక్రియలో వేగం పెంచాలని నిర్ణయించిన ప్రభుత్వం తదనుగుణంగా చర్యలు చేపట్టింది. కటాఫ్ తేదీ (2020 ఆగస్టు 26) నాటికి లేఅవుట్లలోని పదిశాతం ప్లాట్లు రిజిస్ట్రేషన్ జరిగితే మిగతా ప్లాట్లను రిజిస్ట్రేషన్ సమయంలో విక్రయదస్తావేజుతో క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించింది. అర్హులైన దరఖాస్తుదారులు వెంటనే ఫీజు చెల్లించాలని పురపాలకశాఖ సూచించింది. మార్చి 31లోగా క్రమబద్ధీకరణ ఫీజు, ఓపెన్‌స్పేస్ ఛార్జీలు కలిపి చెల్లించినవారికి 25శాతం రాయితీ ఇవ్వనున్నట్లు వెల్లడించింది. ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన తరువాత దరఖాస్తు తిరస్కరణకు గురైతే 10శాతం ప్రాసెసింగ్ ఛార్జీలు మినహాయించి, మిగతా మొత్తం వెనక్కు ఇచ్చేస్తామని ప్రకటించింది. తెలుసుకోవడమెలా?: దరఖాస్తుదారులు ఎల్ఆర్ఎస్ పోర్టల్‌లో సిటిజన్ లాగిన్ కింద మొబైల్ నంబరు నమోదు చేసి, ఓటీపీతో లాగిన్ అవ్వాలి. తరువాత దరఖాస్తు స్థితి తెలుస్తుంది. ఏదైనా దరఖాస్తును తిరస్కరిస్తే కారణాలను అందులో పురపాలకశాఖ పేర్కొంటుంది. అయితే సరైన ఆధారాలుంటే ఆ పత్రాలను ఆన్‌లైన్లో అప్‌లోడ్ చేసి పునఃపరిశీలనకు పంపించాలి. దరఖాస్తు తిరస్కరణ కాకుంటే నేరుగా పోర్టల్‌లో ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. క్రమబద్ధీకరణ ఫీజుతో పాటు ఓపెన్‌స్పేస్ ఛార్జీలు చెల్లిస్తారా.. లేదా.. ఆప్షన్‌ను ఎంచుకోవాలి. ఈ రెండూ కలిపి కడితేనే 25 రాయితీ లభిస్తుందని తెలిపారు.

# దివ్యాంగుల యూడిఐడి విభాగం వసతుల పరిశీలన

## అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

*జనగామ టౌన్, మార్చ్ 5 ప్రభాతవార్త:*

సదరం సర్టిఫికెట్ విధానానికి బదులుగా నూతనంగా యూడిఐడి కార్డుల జారీ కొరకు జిల్లా కేంద్రాల్లో ఏర్పాట్లు చేపట్టాలని సెర్ప్ ప్రధాన కార్య నిర్వహణాధికారి దివ్య దేవరాజన్ ఆదేశించడంతో బుధవారం అదనపు



కలెక్టర్ పింకేష్ కుమార్ జిల్లా జనరల్ హాస్పిటల్ ను సందర్శించారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ గోపాల్ రావు తో కలిసి యూడిఐడి విభాగం ఏర్పాటుకు కావలసిన పనులు చేపట్టేందుకు హాస్పిటల్ 2వ అంతస్తులో గల ఖాళీ ప్రదేశాన్ని పరిశీలించారు. జిల్లా జనరల్ హాస్పిటల్ లో విభాగం ఏర్పాట్లపై అందుకు కావల్సిన సిబ్బంది, వనరుల కేటాయింపు తదితర ఏర్పాట్లపై వైద్యులతో చర్చిస్తూ ఖాళీ ప్రదేశాలను, వైద్య నిపుణులకు కావలసిన గదులు పరిశీలించారు. అనంతరం వసతి సదుపాయలపై డాక్టర్ లతో సమావేశం నిర్వహించారు. ప్రతి దివ్యాంగునకు యూడిఐడి నంబర్ ను కేటాయించాల్సి ఉన్నందున ప్రత్యేక విభాగం తప్పక అవసరమని అన్నారు. కుష్టు వ్యాధి , వినికిడి, దృష్టి లోపం, అంగవైకల్యం , మానసిక వైకల్యం డాక్టర్ ల వివరాలు ఆడిగితెలుసుకున్నారు. ఆసుపత్రిలో యూడిఐడీ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలపై డాక్టర్ లతో సమీక్షించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న విభాగాలను సద్వినియోగం చేసుకోవాల న్నారు. నూతనంగా కావాల్సిన సదుపాయాలపై ప్రతిపాదనలు అందజేస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అదనపు కలెక్టర్ వెంట వైద్య కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ రావు, డాక్టర్ లు పాల్గొన్నారు.

# విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ఏకరూప దుస్తులను అందించాలి...

## .జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:*

రెండు జతల ఏకరూప దుస్తులను సకాలంలో విద్యార్థులకు అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధ్యక్షతన... వచ్చే విద్యా సంవత్సరానికి గాను విద్యార్థులకు ఏకరూప దుస్తుల తయారీపై సంబంధిత జిల్లా అధికారులు, ఏపీఎంలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పాఠశాలల పునఃప్రారంభం కావడానికి ముందే ఏకరూప దుస్తులు ఆయా బడులకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులను అందించేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల కొలతలకు అనుగుణంగా నాణ్యతతో కుట్టాలని, నిర్దేశించిన గడువులోగా తయారీ ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలన్నారు. ఏకరూప దుస్తుల తయారీకి సంబంధించిన ప్రగతి నివేదికలను రోజువారీగా సమర్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల కొలతలను త్వరగా తీసుకోవాలన్నారు. బడులు ప్రారంభం కాగానే ఒకేసారి రెండు జతల ఏకరూప దుస్తులను అందించాలన్నారు. దర్జీ (టైలర్)లకు శిక్షణా కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. గత విద్యా సంవత్సరానికి సంబంధించి జిల్లా విద్యా శాఖ, మైనారిటీ రెసిడెన్షియల్, గిరిజన, బీసీ సంక్షేమ, సాంఘీక సంక్షేమ, మహిళా, శిశు సంక్షేమ శాఖ, మహాత్మ జ్యోతి బా ఫూలే, మోడల్ పాఠశాలలు, తదితర మొత్తం (10) శాఖలకు చెందిన (39679) మంది విద్యార్థులకు రెండు జతలకు గాను రూ. 6251260 కోట్లు అయ్యిందని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో డీఆర్డీఏ వసంత, చాకలి ఐలమ్మ జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మి, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, ఎస్సీ సంక్షేమ అధికారి



జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# విద్యార్థులు ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణులవ్వాలి..

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

*తరిగొప్పుల,మార్చ్5,ప్రభాత వార్త :*

మండలం కేంద్రం లోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల్లో పరీక్షలంటే భయాన్ని తొలగించి, ఉత్తేజాన్ని కలిగించేందుకు గాను చేపట్టిన వినూత్న కార్యక్రమమైనా విజయోస్తు లో మండల స్థాయి ప్రేరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొని మాట్లాడుతూ గత ఏడాది ఈ మండలం నుంచి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. పది పరీక్షలకు మరో 15 రోజుల సమయం



మాత్రమే ఉందని, ప్రాధాన్యత కలిగిన అంశాలపై పట్టు సాధించే దిశగా నిరంతర సాధన చేయాలన్నారు. ఏదేని సబ్జెక్టులో వెనుకంజలో ఉన్న విద్యార్థులు ఈ 15 రోజుల్లో మరింత కష్టపడితే తప్పకుండా ఉత్తీర్ణులవుతారని, రేపటి నుంచి జరిగే ప్రీఫైనల్ పరీక్షలకు మంచిగా సన్నద్ధమవ్వాలన్నారు. సమయాన్ని ఎంత మాత్రం కూడా వృథా చేయొద్దని, పరీక్షలో ప్రతి ప్రశ్నకు సమాధానం ఇవ్వాలన్నారు. గత ప్రశ్నపత్రాల ద్వారా ఖచ్చితమైన అంశాలను గుర్తించాలన్నారు. దానికి అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా చదవాలన్నారు. ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ప్రతి విద్యార్థి పంచ సూత్రాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. సమయానుకూలంగా నిద్ర, చదువు, ఆరోగ్యం చూసుకోవాలని సూచించారు. ఏదైనా సబ్జెక్టులో వెనుకంజలో ఉండే విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకొని, అటువంటి వారి పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో లక్ష్యం సాధించే దిశగా వారిని చదివించాలని, ఎవరూ కూడా ఫెయిల్ అవ్వడానికి వీల్లేదని ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, అధికారులకు సూచించారు. అదే విధంగా తన(కలెక్టర్) పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాల కోసం ఏ విధంగా కృషి చేశారనే జీవితానుభవ పాఠాలను విద్యార్థులకు బోధించి, వారిలో ఆత్మస్థైర్యాన్ని మేల్కొలిపి, పట్టుదలను కలిగించి ప్రోత్సహించారు. అనంతరం విద్యార్థులతో మమేకమై వారందరికీ వార్షిక పరీక్షల శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు గణితం, విజ్ఞాన శాస్త్రంలోని పలు అంశాలపై విద్యార్థులను ప్రశ్నలు అడిగారు. అందుకు గాను విద్యార్థులు ఇచ్చిన సరైన సమాధానాలతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రమేష్, ఎంపిడిఓ దేవేందర్, జీసీడీఓ గౌసియా బేగం, ఏఎంఓ శ్రీనివాస్, ఎంఈఓ జానకి దేవి, ప్రిన్సిపాల్ రవీందర్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

*నర్మెట, మార్చ్ 5 ప్రభాతవార్త :*

తొలిరోజు ఇంటర్ ప్రథమ పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షా కేంద్రంలో 162 మందికి గాను ముగ్గురు గైర్హాజరు కాగా 159 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనారు సీఐ అబ్బయ్య తాసిల్దార్ కలకుంట్ల వెంకట రామానుజాచార్యులు ఎస్సై సైనాల నగేష్ ఆర్ఐ సింగారపు సాయిబాబా పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు ఈ సందర్భంగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

నర్సంపేట, మార్చి 5, ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కస్తూరిబాయి మహిళా మండలి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహిళా సాధికారత కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమానికి ప్రిన్సిపాల్ నవీన్ అధ్యక్షతన వహించి మాట్లాడుతూ సృష్టిలో స్త్రీల పాత్ర చాలా గొప్పదని వారికి సారి మరెవరు లేరని, స్త్రీ వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని తెలిపారు. కళాశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువు నేర్చుకోవడమే కాకుండా మహిళలు అన్ని రంగాలలు ముందుకు పోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ కార్యదర్శి గైనకాలజిస్ట్ డా. పి. భారతి మాట్లాడుతూ మహిళల్లో అత్యధికంగా రక్తహీనత ఉందని ప్రతి స్త్రీ కుటుంబ సభ్యులందరి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతుంది కానీ తన ఆరోగ్యం మాత్రం పట్టించుకోవడం లేదని దీని వల్ల రానున్న రోజుల్లో అనేక అనారోగ్య సమస్యలు ఎదురవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో మధురిమ, కళాశాల సాధికారత కమిటీ కన్వీనర్ రజిత, కస్తూరాబాయి మహిళా మండలి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుర్రపు అరుణ, నల్ల భారతి, పాకాల మహిళా బ్యాంక్ అధ్యక్షురాలు పెండెం రాజేశ్వరి, మహిళా మండలి కార్యవర్గ సభ్యులు జయప్రద, సరళ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## వృత్తి ధర్మాన్ని బట్టి గుర్తింపు లభిస్తుంది: ఎంఈవో

నర్సంపేట, మార్చి 5, ప్రభాతవార్త



వృత్తి ధర్మం చేసే పని విధానాన్ని బట్టి సమాజంలో గుర్తింపు లభిస్తుందని నర్సంపేట మండల విద్యాధికారి కొర్ర సారయ్య అన్నారు. మండలంలోని బాంజిపేట ఉన్నత పాఠశాలలో సాంఘీక శాస్త్రం ఉపాధ్యాయుడిగా పనిచేసిన బి.వెంకటేశ్వరప్రసాద్ పదవీవిరమణ సన్మాన సభ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి కొర్ర సారయ్య మాట్లాడుతూ ఉద్యోగంలో వృత్తి నిబద్ధతతో పాటు సామాజిక సేవలో పాల్గొని పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు బోధన చేయడంలో వెంకటేశ్వర ప్రసాద్ గుర్తింపు పొందారు. పట్టుదలతో ప్రజలతో కలిసిపోయి ఉద్యోగ ధర్మాన్ని నెరవేర్చుకున్నారు. ఈ సన్మాన సభలో హెచ్ఎం వెంకట్రామనర్సయ్య, డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాకయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు దార్ల రవీందర్, కూనమళ్ల కొమ్మాలు, మండల అధ్యక్షుడు ఎస్కే. సర్దార్, యుటిఎఫ్ బాధ్యులు వెంకటేవ్వరరావు, పిఆర్‌టియు బాధ్యులు, మల్లయ్య, గండి లింగయ్య, సురేందర్, కొర్ర రమేష్, గోపాల్‌రావు, బుచ్చి రాములు, బి. వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు వెంకటేశ్వరప్రసాద్‌ను ఘనంగా సన్మానం చేశారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన పెండెం రామానంద్

నర్సంపేట, మార్చి 5, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలోని నెహ్రూ పార్క్ వద్ద గల ఫ్రెండ్స్ ట్రావెల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ రిబ్బన్ కట్‌చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భరత్‌రెడ్డి, ఒర్సు వెంకన్న, బిట్ల మనోహర్, ఫ్రెండ్స్ ట్రావెల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాకాల వాగులో మొసలి మృతి

చెన్నారావుపేట, మార్చి 5, ప్రభాతవార్త



పాకాల వాగులో మొసలి మృతిచెందిన సంఘటన మండలంలో గురువారం నెలకొంది. చెన్నారావుపేట గ్రామానికి చెందిన శ్రీధర్‌రెడ్డి, కట్టయ్య అనే రైతులు ముగ్ధుంపురం సమీపంలోని పాకాల వట్టెవాగు వద్దకు వెళ్లామన్నారు. పొలాలను చూస్తున్న క్రమంలో నీటిలో తేలినటువంటి మొసలి ఉందన్నారు. స్థానికుల సహాయంతో చనిపోయిన మొసలిని వారు ఒడ్డుకు చేర్చారు. కాగా నీటిలో మొసలి చనిపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదవశాత్తు చనిపోయిందా మరెలా చనిపోయిందో అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కాగా ఈ ప్రాంతంలో మొసల్లు తిరుగుతున్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని వారు కోరుతున్నారు.

## బాధితులకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణి

చెన్నారావుపేట, మార్చి 5, ప్రభాతవార్త



బాదిత కుటుంబాలకు కాంగ్రెస్ నాయకులు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణి చేశారు. మండలంలోని బోడమాణిక్యతండా గ్రామానికి చెందిన భూక్య వినోద బోడ తులిసియలు ఇటివలే అనారోగ్యానికి గురయ్యారు. దీంతో ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. కాగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో వారికి రూ. 52వేలు మంజూరి అయ్యాయి. అట్టి చెక్కులను గ్రామ పార్టీ అధ్యక్షుడు భూక్య నర్సునాయక్ ఆధ్వర్యంలో వారికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు భూక్య మోహన్‌నాయక్, కీమానాయక్, భూక్య దంజ్య, భూక్య సుమన్‌నాయక్, భూక్య బోజ్య, బోడ రూప్‌సింగ్, చించావత్ రాజు, భూక్య దేవ్‌సింగ్, వాలునాయక్, రవీందర్, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ నాయకుడికి ఎమ్మెల్యే పరామర్శ

చెన్నారావుపేట, మార్చి 5, ప్రభాతవార్త



చెన్నారావుపేట మండల కేంద్రంలో బాదిత యూత్ కాంగ్రెస్ నాయకుడిని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బుదవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు కోల విజయ్‌కుమార్ తల్లి కోల రాజమ్మ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దొంతి గ్రామానికి చేరుకొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మాజి ఎంపిటిసి ఈర్యనాయక్, బొంత శ్రీను, కుండె కుమారస్వామి, అడుప మహేష్, శ్రీనివాస్, అడుప అశోక్, చింతకాయల నర్సయ్య, తదితరులు ఉన్నారు.

## వంద శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలి

దుగ్గొండి, మార్చి 5, ప్రభాతవార్త



గ్రామాల్లో ఇంటి నల్ల పన్నులు వంద శాతం వసూలు అయ్యే విధంగా చేయాలని జిల్లా పంచాయతి అధికారి కల్పన అన్నారు. మండలంలోని లక్ష్మిపురం, కేశవపురం గ్రామాల్లో బుదవారం గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డంపింగ్ యార్డు, వర్మి కంపోస్టు ఎలా తయారు చేస్తున్నారో వివరాలు అడిగితెలుసుకున్నారు. 20వ తేదిలోపు ఇంటి పన్నులు ట్రేడ్ లైసెన్స్‌లు పూర్తి స్థాయిలో చేయాలన్నారు. వన నర్సరి మొక్కలను పరిశీలించారు. గ్రామ పంచాయతి రికార్డులను పరిశీలించి సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శులు కొండాయిల్‌రెడ్డి, సంతోష్‌లు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి దాతల ఆర్థిక సహాయం

చెన్నారావుపేట, మార్చి 5, ప్రభాతవార్త



మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో మృతుని కుటుంబానికి దాతలు ఆర్థిక సహాయం అందించారు. గ్రామానికి చెందిన పల్లకొండ లాలుప్రసాద్ అనే యువకుడు ఇటీవలే క్షణికావేశంలో ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. ఈ మేరకు గ్రామానికి చెందిన ఉద్యోగ, వ్యాపార, వ్యవసాయదారుల సంఘం సభ్యులు విచారం వ్యక్తం చేసి కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. ఈ మేరకు వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ఆధ్వర్యంలో వాట్సప్ గ్రూప్ ద్వారా రూ. 30వేలు సేకరించారు. అట్టి డబ్బులను బాదిత కుటుంబానికి అందించి మనోధైర్యాన్ని కల్పించారు. ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమని యువకులు, విద్యార్థులు ఉజ్వల భవిష్యత్‌ను ఆగం చేసుకోవద్దన్నారు. రుద్ర రాజు, పల్లకొండ ప్రశాంత్, రవి, పులుచేరు మహేష్, పల్లకొండ సదయ్య, రవీందర్, అంగిడి బాబు, సూరయ్య, ఉంద్రాతి రాములు, నర్సయ్య, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కమ్మపల్లి జడ్పిహెచ్ఎస్‌లో స్వయం పరిపాలన దినోత్సవం

నర్సంపేట, మార్చి 5, ప్రభాతవార్త



మండలంలోని కమ్మపల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు జె. బిక్షపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంగా పీ. శ్రీజ, పీఈటి ఎం. అశ్విత, అటెండర్ ఎం. నవీన్, సబ్జక్ట్ టీచర్‌గా లక్ష్మీప్రసన్న, మానస, సంజన, చరణ్య, దీక్షిత, అక్షయ, లిఖితలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానిజి జడ్జిలుగా శశధర్, సరళాదేవి, లీనా టీచర్లు వ్యవహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపాధ్యాయులుగా వ్యవమరించిన విద్యార్థులు వారి వారి అనుభవాలను తోటి విద్యార్థులతో పంచుకుంటూ ఉపాధ్యాయులుగా వ్యవహరించడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఉపాధ్యాయులు వ్యవహరించి ప్రతిభ కనబర్చిన వారికి మొదటి బహుమతిగా జీ. అక్షయ, ద్వితీయ, పీ. మానస స్పెషల్ బహుమతి పీ. లక్ష్మిప్రసన్న బహుమతులు అందుకున్నారు. గణేష్, జ్యోతి, వాణి, టీచర్లు పాల్గొన్నారు.

## వదూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నెక్కొండ, మార్చి 5, ప్రభాతవార్త



మండలం లోని ముదిగొండ గ్రామంలో ఎటుల విజయ– రవీందర్ దంపతుల కుమార్తె పూజ, క్రాంతి కుమార్ వివాహ వేడుకల్లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని వదూవ రులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, నర్సంపేట మార్కెట్ వైస్ చైర్మన్ హరిబాబు, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొల్లి సుబ్బారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్‌రెడ్డి, వరంగల్ జిల్లా ఎన్ఎస్‌యూఐ(డబ్ల్యూ) ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్‌నాయక్, బొల్లికొండ మాజీ సర్పంచ్ బానోతు శ్రీధర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనుముల శ్రీధర్‌రెడ్డి, గ్రామ నాయకులు మధు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# జాతరలో సకల సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

**9 నుంచి 16 వరకు**
**లక్ష్మీనరసింహస్వామి**
**బ్రహ్మోత్సవాలు**
**ఏర్పాట్లను పరిశీలించిన**
**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*రేగొండ, మార్చి 5 ప్రభాతవార్త :*

కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి జాతరలో భక్తుల సౌకర్యార్థం సకల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు ఆదేశించారు. బుధవారం మండలంలోని కోటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జాతర ఏర్పాట్లను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. ఆలయానికి చేరుకున్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా చేస్తున్న ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. జాతర ఏర్పాటు పనులతో పాటు భద్రత ఏర్పాట్లు, మంచినీటి సదుపాయాలు, పార్కింగ్, పారిశుద్ధం, ఇతర ఏర్పాటు పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమర్థవంతమైన ఏర్పాట్లను చేయాలని అన్నారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని ట్రాఫిక్ నియంత్రణ, మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని సూచించారు. తాగునీరు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. తాత్కాలిక మరుగుదొడ్లను నిర్మించాలని సూచించారు. భక్తులు పుణ్య స్థానాలు చేసేందుకు సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. వాహనాలు పార్కింగ్ చేసేందుకు పార్కింగ్ స్థలాన్ని గుర్తించి వాహనాల క్రమబద్ధీకరణకు సైనేజ్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. అధికారులు జాతర నిర్వాహకులు కలిసి సమన్వయంతో పనిచేసే భక్తులకు ఉత్తమ సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తగిన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఏఎస్పి బోనాల కిషన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ నిర్మల, విద్యుత్తు డి ఈ పాపిరెడ్డి, ఆలయ కార్యనిర్వాహణ అధికారి మహేష్, ఆలయ చైర్మన్ ముల్కనూరు బిక్షపతి, ఎంపీడీవో వెంకటేశ్వర్ రావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.




## చిట్యాల లో ఘనంగా పెద్దమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకలు

*చిట్యాల, మార్చి 5 ప్రభాతవార్త :*



చిట్యాల మండల కేంద్రంలో ముదిరాజ్ కులస్తులు పెద్దమ్మతల్లి 9 వ వార్షికోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా జరిపారు. చిట్యాల గ్రామ శివారు మామిడికుంట చెరువు వద్ద నిర్మించిన ఆలయానికి చేరుకొని ముదిరాజ్ కులస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రం నుండి ఆలయానికి అమ్మవారికి నైవేద్య బోనాలతో డప్పు సప్పులతో బయలుదేరారు. వేద పండితుల మంత్రోచ్చారణ ల మధ్య పెద్దమ్మ తల్లికి నైవేద్యాలు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణమంతా ముదిరాజ్ కులస్తులతో పండగ వాతావరణం సంతరించుకుంది. గౌరవాధ్యక్షుడు గుండ రవీందర్, ముదిరాజ్ కులస్తుల సంఘం అధ్యక్షుడు గోల్కొండ సురేష్ గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీనియర్ బాల్ బ్యాట్మెంటన్ రాష్ట్రస్థాయిలో భూపాలపల్లి జట్టు ప్రతిభ

**బహుమతి పొందిన జట్టుకు**
**శుభాకాంక్షలు తెలిపిన**
**జిల్లా క్రీడా అధికారి రఘు**

*గణపురం మార్చి 05 ప్రభాతవార్త*

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి సీనియర్ 45 సంవత్సరాల బాల్ బ్యాడ్మింటన్ విభాగంలో భూపాలపల్లి జట్టు సత్తా చాటింది. బాల్ బాడ్మింటన్ టోర్న మెంట్ ఫ్రెండ్స్ క్లబ్ చొడవరం ఆధ్వర్యంలో చోడవరం లో ఈనెల 1,2, రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడలు నిర్వహించగా భూపాలపల్లి జిల్లా బాల్ బాడ్మింటన్ జట్టు హైద్రాబాద్ జట్టుతో హోరా హోరి పోరాడి రెండు జట్లు సమవుజ్జీలుగా నిలిచారు. రన్నర్స్ గా గెలిపొందారు. భూపాలపల్లి జట్టు కెప్టెన్ మాడిశెట్టి రవిందర్



ఆధ్వర్యంలో ఉత్తమ ప్రతిభకనబరిచిన భూపాలపల్లి జట్టు సభ్యులు అమద్ పాషా, సదయ్య వెంకన్న శ్రీనివాస్, ఐలయ్య, కుమార్ లు తొలసారిగా ఈ విజయాన్ని సాధించారు. విచేతలకు ఆంధ్రప్రదేశ్ చోడవరం ఎమ్మెల్యే సూర్యన నాగ సన్యాసిరాజు చేతుల మీదుగా షీల్డ్ తో పాటు నగదు రూ. 8 వేలు భూపాలపల్లి జట్టుకు అందజేశారు. విజేతలుగా నిలిచిన భూపాలపల్లి జట్టుకు జిల్లా క్రీడా అధికారి చిర్ర రఘు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గెలుపొందిన జట్టుకు భూపాలపల్లి జిల్లాఖి బాల్ బాడ్మింటన్ అధక్షులు తిరుపతి, కారిదర్శి సాంబయ్య, కోశాధికారి, రవిందర్, గణపురం మండల అధ్యక్షుడు మోట పోతుల చందర్ గౌడ్ క్రీడాకారులు సతీష్ మల్లేష్, శంకర్, రాజు కానిస్టేబుల్ సతీష్ గుండెబోయిన తిరుపతి, దుర్గయ్య, రవి, బుచ్చిరెడ్డి, వీర స్వామి అభినందనలు తెలిపారు.

## విద్యార్థినీలకు నాణ్యమైన భోజనం అందించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి**

*చిట్యాల, మార్చి 5 ప్రభాతవార్త :*



విద్యార్థినీలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాలను ఆమె బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను, వంటశాలను సందర్శించి, వంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మెనూ విధా నాన్ని అమలుపరచాలని ఆదేశించారు. విద్యార్థినీలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలనీ తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్ష కేంద్రాలను సందర్శించి, తనిఖీ చేశారు. ఆమె వెంట ఎంపీ ఓ రామకృష్ణ, స్పెషల్ ఆఫీసర్ సునీత, పంచాయతీ కార్యదర్శి రవికుమార్ తదితరులు ఉన్నారు.

# కంకర, ఇటుక తెచ్చిన తంట...!

**రేగొండ ఎస్ఐపై బదిలీ వేటు...?**

*రేగొండ, మార్చి 5 ప్రభాతవార్త :*

అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఓ అధికార పార్టీ నాయకునికి సహాయం చేయబోయి ఎస్సై అడ్డంగా ఇరుక్కున్న సంఘటన మండలంలో చర్చనియాంశంగా మారింది. రేగొండ ఎస్సై ఎన్ సందీప్ కుమార్ ను జిల్లా ఎస్పీ కిరణ్ ఖారే బదిలీ చేసి విఆర్ కు అటాచ్ చేసినట్లు సమాచారం. మండలంలోని ఓ గ్రామానికి చెందిన అధికార పార్టీ యువ నేత గ్రామ పంచాయతీ భవన నిర్మించేందుకు కాంట్రాక్ట్ తీసుకున్నాడు. అదే గ్రామంలో సిసి రోడ్లు నిర్మిస్తున్నాడు. సదరు యువ నాయకుడు ఎస్సై తో ఉన్న సానిహిత్యంతో కంకర, ఇసుక, సిమెంట్ ఇటుక ఫ్రీగా ఇప్పించాలని, సహాయం చేయాలని కోరినట్లు తెలిసింది. దీంతో ఎస్ఐ మండలానికి చెందిన ఓ క్రషర్ కంకర యజమానికి ఫోన్ చేసి రెండు టిప్పర్ల కంకర ఫ్రీగా కావాలని పోలీస్ స్టేషన్ లో పని ఉందని చెప్పినట్లు తెలిసింది. ఆ యజమాని పోలీస్ స్టేషన్లో ఏమి పని ఉంది సార్ మేము చూస్తున్నాము కదా నేను పంపించానని చెప్పినట్లు సమాచారం. అయితే ఎంతో కొంత




డబ్బులు ఇస్తాను తప్పకుండా కంకర పొయ్యాలని ఆ కంకర క్రషర్ యజమానితో డిమాండ్ గా ఎస్సై మాట్లాడినట్లు తెలిసింది. అయితే అప్పటికే ఒక టిప్పర్ కంకర ను ఎస్ఐ చెప్పిన చోటుకు పంపించినట్లు తెలిసింది. సదరు కంకర క్రషర్ యజమాని ఎక్కడ పోశారని ఆరా తీయగా మండలానికి చెందిన ఓ గ్రామంలో అధికార పార్టీకి చెందిన యువనేతకు పంపించినట్లు తెలియడంతో షాక్ అయినట్లు సమాచారం. ఇదిలా ఉండగా సిమెంట్ ఇటుక వ్యాపారిని ఇటుక కావాలని భూపాలపల్లి హెడ్ కోటర్స్ లో పని ఉందని, హెడ్ కోటర్స్ ఆర్ ఐ పంపించమన్నాడని చెప్పినట్లు తెలిసింది. ఆ ఇటుక వ్యాపారి హెడ్ కోటర్స్ లో ఉన్న తన మిత్రుని కి ఫోన్ చేసి ఆరా తీయగా అలాంటిదేమీ లేదని చెప్పడంతో ఆ నోట ఈ నోట జిల్లా ఎస్పీ వరకు వెళ్లినట్లు సమాచారం. దీంతో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఎస్సై విచారణ చేపట్టినట్లు తెలిసింది. విచారణలో కంకర, ఇటుకను ఉచితంగా వేరే అధికార పార్టీ నాయకులకు ఇప్పిస్తున్నట్లు తెలియడంతో ఎస్ఐ సందీప్ కుమార్ ను విఆర్ కు అటాచ్డ్ చేసినట్లు మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. అయితే సదరు కంకర క్రషర్ యజమాని, ఇటుక వ్యాపారి ఎస్సై తో మాట్లాడిన కాల్ రికార్డ్స్ ను జిల్లా ఎస్పీకి పంపించినట్లు పుకార్లు వ్యాపిస్తున్నాయి. యువ నాయకుడు పై ఎమ్మెల్యే ఫైర్ కాంట్రాక్ట్ పనులకు ఉచితంగా ఇసుక, కంకర, ఇటుకను తెప్పించుకున్న సదరు అధికార పార్టీ యువ నాయకుని పై భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఫైర్ అయినట్లు తెలిసింది. ఇలాంటి పనులు చేయొద్దని ఎప్పటి నుండో నేను చెప్తున్నానని యువ నాయకుడికి చివాట్లు వేసినట్లు సమాచారం. తప్పుడు పనులు చేస్తే సహించేది లేదని ఇంకోసారి ఇలాంటివి చేయొద్దని హెచ్చరించినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా ఎస్సై సందీప్ కుమార్ తనకు మళ్లీ రేగొండ పోస్టింగ్ ఇప్పించాలని ఎమ్మెల్యేను కోరినట్లు తెలిసింది. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎస్ఐ పైన కూడా సీరియస్ అయినట్లు సమాచారం. ఏది ఏమైనాప్పటికీ అధికార పార్టీ నాయకునికి సహాయం చేయబోయి అడ్డంగా ఇరుక్కున్న ఎస్సై అంటూ మండలంలో చర్చించుకోవడం గమనార్హం.

## వేములవాడలో జరిగే డిహెచ్ పిఎస్ రాష్ట్ర సమావేశాలను జయప్రదం చేయాలి

**మండల కేంద్రంలో కరపత్రాల ఆవిష్కరణ**

*గణపురం మార్చి 5 ప్రభాతవార్త*

మార్చి 11, 12 ,13, తేదీల్లో వేములవాడలో నిర్వహించే దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమావేశాలను విజయవంతం చేయాలని డిహెచ్ పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాసపల్లి భద్రయ్య విజ్ఞప్తి చేశారు. బుధవారం గణపురం మండల కేంద్రంలో వేములవాడ మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భద్రయ్య మాట్లాడుతూ హక్కుల సాధన కోసం డిహెచ్ పిఎస్ నిర్వహిస్తున్న రాష్ట్ర సమావేశాలకు కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశాల్లో అన్ని విషయాలపై సమగ్ర చర్చ జరగనుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కట్ల శంకరయ్య, చిలివేరు ఉదయాకర్, ఎల్కోటి సాంబయ్య, అమృత రాజేశ్వరి పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# టిఎన్‌జీవోస్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

మహబూబాబాద్ బ్యూరో,మార్చి5,(ప్రభాతవార్త):
టిఎన్‌జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వడ్డెబోయిన శ్రీనివాస్ అధ్యక్షతన బుధవారం యూనియన్ డైరీ, క్యాలెండర్-2025ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఉద్యోగులు ముందున్నారన్నారు. చిన్న ఉద్యోగి నుండి పెద్ద ఉద్యోగి వరకు అందరు కలిసికట్టుగా జిల్లాను ముందువరుసలో ఉంచాలని, జిల్లా అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర మరువలేనిదన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో టిఎన్‌జీవోస్ యూనియన్ కృషి అభినందనీయం అన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన



లక్ష్యాలను సాధించడంలో ఉద్యోగులందరం కలిసికట్టుగా నడుస్తామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ఈసీ మెంబర్ నాగ బ్రహ్మాచారి, సునిల్, మైన రోహిత్, రంజిత్, సురేష్, రమ్య, సుభద్ర, యాకుబ్, జిల్లా, తాలుకా అధ్యక్షులు, కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, టిజివో జిల్లా అధ్యక్షుడు మహ్మద్ రఫీ, కొప్పు ప్రసాద్, రాజశేఖర్, సునిల్, రాము, ఆయాశాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త



## ఎస్టీసెల్ జిల్లా వైస్ చైర్మన్‌గా భూక్య పద్మ

మహబూబాబాద్ టౌన్,మార్చి5,(ప్రభాతవార్త):



మహబూబాబాద్ జిల్లా ఎస్టి సెల్ వైస్‌చైర్మన్‌గా భూక్య పద్మ ఎన్నికైంది. ఈ మేరకు బుధవారం తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఈ పదవి అప్పగించినందున గిరిజన ఆదివాసి పక్షాన నిరంతరం పోరాడుతానని, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పాటుపడుతానన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గిరిజన కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం శక్తిమేరకు కృషిచేస్తానని అన్నారు. అదేవిధంగా తన ఎన్నికకు సహకరించిన ఆదివాసి రాష్ట్ర కాంగ్రెస్ చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్, జిల్లా డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, ఎంపి పోరిక బలరాంనాయక్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు భూక్య పద్మ జిల్లా వైస్‌చైర్మన్‌గా ఎన్నికైనందున టిపిసిసి ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్, బిసి సెల్ పట్టణ అధ్యక్షుడు లింగాల వీరభద్రంగౌడ్, జిల్లా ఎస్టిసెల్ అధ్యక్షులు బోడ రవికుమార్‌నాయక్‌లు అభినందించారు.

## రాయల సుభాష్‌చంద్రబోస్ వర్ధంతి సభను జయప్రదం చేయాలి

మహబూబాబాద్ టౌన్,మార్చి5,(ప్రభాతవార్త):
ఈ నెల 11న ఖమ్మంలో జరిగే రాయల సుభాష్ చంద్రబోస్ 9వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక బట్టు అంజయ్య స్మారక భవన్‌లో సంబంధిత గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయల సుభాష్ చంద్రబోస్ అతివాద, మితవాద, చీలిక వాదులకు వ్యతిరేకంగా పార్టీని ఐక్యంగా నిలబెట్టిన విప్లవ ఉద్యమ నాయకుడని కొనియాడారు. 1972లో చంద్రపుల్లారెడ్డి నాయకత్వంలో ప్రతిఘటన పోరాటంలో క్రియాశీలకంగా పాల్గొని గోదావరి లోయ గిరిజన రైతాంగ పోరాటాలకు నాయకత్వం వహించాడన్నారు. ఖమ్మంలో జరిగే వర్ధంతి, బహిరంగ సభకు అధికసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. హలావత్ లింగన్న, దేవేందర్, సామ పాపయ్య, బట్టు చైతన్య, పర్వత కోటేష్, ఎస్.కె బాబు, సోమనర్సయ్య, సోమిరెడ్డి, లక్ష్మయ్య, వెంకటాద్రి, వెంకటరెడ్డి, రజిత, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో వాహనాల వేలం

మహబూబాబాద్ బ్యూరో,మార్చి5,(ప్రభాతవార్త):
మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ అధికారి బి.కిరణ్ ఆధ్వర్యంలో వివిధ కేసుల్లో పట్టుబడిన 88వాహనాలకు బుధవారం వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో 86వాహనాలను వేలంపాటలో పాల్గొన్న వారు కొనుగోలు చేశారు. మొత్తం 86వాహనాలకు రూ.11,60,400/- వేలంపాటలో ధర నిర్ణయించగా ఇట్టి వాహనాలకు రూ.19,69,000/- రావడం జరిగిందన్నారు. 69.7శాతం అప్‌సెట్ ధర మీద ఆదాయం రావడం జరిగిందని, జిఎస్టి రూపంలో రూ.2,73,480/- ఆదాయం వచ్చిందని మొత్తం వాహనాల వేలం పాట ద్వారా రూ.22,42,480/- ఆదాయం వచ్చినట్లు వారు పేర్కొన్నారు.

## ఎల్‌ఆర్‌ఎస్‌లో రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

### -మున్సిపల్ కమిషనర్ నరేష్‌రెడ్డి

మరిపెడ,మార్చి5,(ప్రభాతవార్త):



ఎల్‌ఆర్‌ఎస్ క్రమబద్ధీకరణలో ప్రభుత్వం అందజేస్తున్న రాయితీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మరిపెడ మున్సిపల్ కమిషనర్ నరేష్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఎల్‌ఆర్‌ఎస్-2020 క్రమబద్ధీకరణలో భాగంగా ఈ నెల 31లోపు క్రమబద్ధీకరణ చేసుకున్న వారికి 25శాతం రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ స్థిర ఆస్తులను భద్రపరుచుకోవాలన్నారు. మున్సిపల్ మేనేజర్ కె.శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ వీరన్న, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

మరిపెడ,మార్చి5,(ప్రభాతవార్త):



మండలంలోని రాంపురం గ్రామంలో బుధవారం మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిక్షమయ్య తెలిపారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబోధనలు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదువుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి పేరు తీసుకరావాలన్నారు. స్వయం పరిపాలన దినోత్సవంలో ఎంఈవోగా అంజలి, ప్రధానోపాధ్యాయులుగా రామ్‌చరణ్, ఉపాధ్యాయులుగా కమల్‌హాసన్, భవిత్, కావ్య, లిఖిత, క్రీస్తు మహిమ, యజ్ఞిత, పార్దు, నవీన్, బాలు, సాత్విక్‌లు వ్యవహరించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం లక్ష్మయ్య, వెంకన్న, ప్రసన్నరాణి, రాజేశ్వరి, క్రాంతిలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫిజిక్స్ టాలెంట్ టెస్ట్‌లో విష్ణువర్ధన్‌కు ద్వితీయస్థానం

మహబూబాబాద్ బ్యూరో,మార్చి5,(ప్రభాతవార్త):



ఫోరం ఆఫ్ ఫిజిక్స్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి ఫిజిక్స్ టాలెంట్ టెస్ట్‌లో మాధవాపురం జెడ్పిహెచ్‌ఎస్ విద్యార్థి నక్క విష్ణువర్ధన్ ద్వితీయస్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా బుధవారం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ విద్యార్థికి సర్టిఫికెట్, షీల్డ్, సైన్స్ కిట్ అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రవీందర్‌రెడ్డి, సైన్స్ అధికారి అప్పారావు, హెచ్.ఎం సంకా బద్రినారాయణ, ఫిజిక్స్ ఉపాధ్యాయుడు బాపురెడ్డిలు పాల్గొన్నారు.

## ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు టీకాలు వేయించాలి

మహబూబాబాద్ బ్యూరో,మార్చి5,(ప్రభాతవార్త):



ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికి క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని ఆరోగ్య విద్యాబోధకులు వెంకటేశ్వర్‌రాజు, పురుషోత్తంలు అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్ ఆదేశానుసారం అర్బన్ హెల్త్ సెంటర్‌పరిధిలోని ఇందిరా కాలనీలో ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్‌లో నిర్వహించిన వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు తప్పనిసరిగా టీకాలు వేయించాలన్నారు. మొదటి, రెండవ కాన్పు మధ్య దూరం ఉండడానికి తాత్కాలిక పద్ధతుల గూర్చి తల్లులకు అవగాహన కల్పించడంతో పాటు పర్మినెంట్ మెథడ్స్ స్త్రీలకు ట్యూబెక్టమీ, పురుషులకు వ్యాసెక్టమీ ఆపరేషన్లపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నర్మద, ఆరోగ్య కార్యకర్త దీన, రేణుక, మంగ, కళావతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మొక్కనాటితే భవిష్యత్తులో మనకు అది ఆక్సిజన్‌ను అందిస్తుంది

### -హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న

మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి5,(ప్రభాతవార్త):



నేడు మనం మొక్క నాటితే అది వృక్షమై భవిష్యత్తులో ఆక్సిజన్ అందిస్తుందని హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న అన్నారు. మంగళవారం రాత్రి ఖమ్మంలో హరితమిత్ర అవార్డు గ్రహీత కడవెండి వేణుగోపాల్-అరుణకుమారిల కుమారుడు చక్రధర్-హాసికల వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరైయ్యారు. ఈ కార్యక్రమానికి వచ్చిన పద్మశ్రీ రామయ్య దంపతులకు స్వాగతం పలికి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా పెళ్లికి వచ్చిన వారందరికి కడియం నుండి తెప్పించిన పూల, పండ్ల మొక్కలను జ్యూట్‌బ్యాగులో పెట్టి అందజేసినట్లు తెలిపారు. వివిధ జిల్లాల నుండి వచ్చిన ప్రకృతి ప్రేమికులు పాల్గొన్నారు.

## యూరియాను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే చర్యలు

**ఏడిఏ విజయ్ చంద్ర**

నర్సింహులపేట,ప్రభాతవార్త



యూరియాను బ్లాక్ మార్కెట్కు తరలిస్తే చర్యలు తీసుకుంటామని మరిపెడ వ్యవసాయ శాఖ సంచాలకులు శ్రీ విజయ్ చంద్ర అన్నారు మండలంలోని నవ్య శ్రీ తిరుమల పెద్దనాగారం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర అగ్రిమాల్ భారతి ట్రేడర్స్ ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి స్టాక్ రిజిస్టర్లు బిల్ బుక్స్ లైసెన్సు మరియు యూరియా డి ఏ పి యొక్క గ్రౌండ్ బ్యాలెన్స్ను షాప్ లో నిర్వహించిన స్టాక్ బోర్డు వివరాలను అడిగి తెలుసుకుని ఎవరైనా రైతులకు పురుగుమందులు ఎరువులు విక్రయించేటప్పుడు ప్రభుత్వం నియంత్రించిన ధర కంటే ఎక్కువగా అమ్మిన ఎరువులను బ్లాక్ మార్కెట్కు తరలించిన సంబంధిత డీలర్లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**ఎ.స్.ఐ పిల్లల రాజు**

దంతాలపల్లి, మార్చి5 ప్రభాతవార్త



సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు ఆ పరమతంగా ఉండాలని ఎ ,స్ ,ఐ పిల్లల రాజు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో మండల ప్రజలకు అవగాహన సదస్సును నిర్వహించారు ఈ అవగాహన సదస్సులో భాగంగా ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల సైబర్ నేరాలపై వాటి నివారణ తీసుకోవలసిన జాగ్రత్తలు సంబంధింత వీడియోలు సైబర్ క్రైమ్ ఫై అవగాహన కల్పించారు సెల్ ఫోన్లో వచ్చే లోన్ యాప్ లా జోలికి పోవద్దని సూచిస్తూ సూచిస్తూ ఫోన్ ద్వారా గాని మెయిల్ ద్వారా వచ్చే వెబ్ సైట్లను లింకులను ఓపెన్ చేయరాదని ఎవరైనా బ్యాంక్ ఖాతా వివరాలు ఓటిపి వివరాలు అడిగితే ఎట్టి పరిస్థితిలో చెప్పు వద్దన్నారు దీంతో సైబర్ నేరగాళ్లు మన ఫోన్లను కంప్యూటర్ను హ్యాంగ్ చేసి డేటా మొత్తం సేకరిస్తారని ప్రతి ఒక్కరూ సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్లో, నరసయ్య, రాజు యాకన్నా, శ్రీనివాస్ రెడ్డి, జ్యోతి. స్వాతి. ప్రియాంక. తదితరులు పాల్గొన్నారు

## ఉచిత మెగావైద్య శిభిరానికి విశేషస్పందన

గార్ల, మార్చి5 ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన న్యూవే ఫౌండేషన్, శ్రీసత్య లయన్స్ కంటి ఆసుపత్రి ఆద్వర్యంలో మండల పరిధి సీతంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా కంటి వైద్య శిభిరానికి విశేష స్పందన లభించింది. న్యూవే ఫౌండేషన్ చైర్మన్ శ్రీసత్య లయన్స్ కంటి ఆసుపత్రి చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ డైరక్టర్, వ్యవస్థాపకులు, బేరా సొసైటి చైర్మన్ డాక్టర్ లయన్ ధరావత్ రెడ్డినాయక్ ఆద్వర్యంలో సీతంపేట గ్రామంలో బుధవారం చేపట్టిన ఉచిత మెగా వైద్యశిభిరంలో సొసైటి డైరక్టర్ జూలకంటి సీతారామిరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని శిభిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. సమాజసేవ కోసం ఉచితవైద్య శిభిరం ఏర్పాటు చేసి ఉచితంగా వైద్యం అందించడం అభినందనీయమన్నారు. గ్రామాల్లో ఉచిత వైద్యశిభిరం నిర్వహిస్తు ఉచితంగా వైద్యం అందించడం పట్ల ఆసుపత్రి యాజమాన్యానికి గ్రామం తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో న్యూవే ఫౌండేషన్ చైర్మన్, శ్రీసత్య లయన్ చారిటబుల్ కంటి ఆసుపత్రి మేనేజింగ్ డైరక్టర్, వ్యవస్థాపకులు, బేరా సొసైటి చైర్మన్ డాక్టర్ లయన్ ధరావత్ రెడ్డి నాయక్, సీతంపేట గ్రామపంచాయితీ కార్యదర్శి వాంకుడోత్ అభిలాష్, ప్రాధమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు డాక్టర్ నవ్య, ఆసుపత్రి మేనేజర్ ధరావత్ బాలునాయక్, ఆంగోత్ అఖిల్, లక్ష్మణ్, పిఆర్ఓ మోహన్‌నాయక్, ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్ జాటోత్ రాజశేఖర్, జిఎన్ఎం వాంకుడోత్ వెన్నెల, దివ్య, సానియా, ఏఎన్ఎంలు అనసూయ, సడాలి, ఆశావర్కర్లు నమ్మి, సీతమ్మ, దుర్గ, లక్ష్మి, భద్ర, గ్రామకారోబార్ షేక్ సైదులు, గుగులోత్ రమేష్, గాడిపల్లి వెంకన్న, ధరావత్ మంగిలాల్, సురేష్, గ్రామపెద్దలు యువత, తదితరులున్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

వెంకటాపూర్, మార్చి 5, ప్రభాతవార్త

వెంకటాపూర్ మండలంలోని నర్సింగాపూర్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని రికార్డులను పరిశీలించడంతోపాటు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల విద్యార్థుల తో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల నమోదు అధికంగా చేయాలని, వారి అభ్యున్నతికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన సూచించారు.



# తొర్రూరు వార్త

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

ఇనుగుర్తి ప్రభాతవార్త మార్చి 5



మండలంలోని మీట్య తండా మాజీ ఉపసర్పంచ్ భూక్య రాములు కుమారుని వివాహానికి మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ బుధవారం హాజరై భూక్య రాజు అనూష నూతన దంపతులను ఆశీర్వదించారు మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ సర్పంచ్ బానోతు నరేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు మద్దెల సుధాకర్, గుగులోతు నరేష్ పాల్గొన్నారు

## విద్యార్థులకు పదవ తరగతి తొలి మెట్టు లాంటిది

**టిఎస్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జి వెంకట కృష్ణారెడ్డి**

నర్సింహులపేట,ప్రభాతవార్త



విద్యార్థులకు 10వ తరగతి భవిష్యత్తుకు తొలి మెట్టు లాంటిదని టీఎస్ మోడల్ స్కూల్ పాఠశాల ప్రిన్సిపాల్ జి వెంకట కృష్ణారెడ్డి విద్యార్థులకు సూచించారు బుధవారం మండల కేంద్రంలోని పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి ఫేర్వెల్ పార్టీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై అనంతరం విద్యార్థులు ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఈ పది రోజులు విద్యార్థులు ఏకగ్రీవంగా చదువుకొని పదో తరగతిలో మంచి మార్కులు తెచ్చుకొని జన్మనిచ్చిన తల్లిదండ్రులకు విద్యాబోధన నేర్పిన గురువులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు .

## పరీక్ష సామాగ్రి పంపిణి

చిన్నగూడూరు,మార్చి 4,ప్రభాతవార్త:

డోర్నకల్ బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ తన పుట్టినరోజు సందర్భంగా మంగళవారం మండలంలోని గుండంరాజుపల్లి, జయ్యారం, చిన్నగూడూరు ప్రభుత్వ పాఠశాల, కస్తూర్బా మహిళా పాఠశాలల విద్యార్థులకు పరీక్ష సామాగ్రి ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు కేక్ కట్‌చేయించి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు, బిక్కునాయక్, సుదగాని నగేష్, కిరణ్, గంధసిరి ఉపేందర్, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యుత్ కెపాసిటర్లతో విద్యుత్‌ను ఆదా చేసుకోవాలి

గార్ల, మార్చి5 ప్రభాతవార్త:

తమపంట పోలాల్లో నీటికోసం వాడుకునే మోటార్లకు విద్యుత్ కెపాసిటర్లను వాడటం వలన విద్యుత్ ఆదాచేయవచ్చని రైతులు విధిగా విద్యుత్ కెపాసిటర్లను ఉపయోగించాలని విద్యుత్ డివిజనల్ ఇంజనీర్లు విజయ్, రమేష్, విద్యుత్ ఏఈ మహేందర్‌బాబు కోరారు. విద్యుత్ పొలంబాటలో భాగంగా మండల పరిధి మర్రిగూడెం గ్రామంలో ఏఈ మహేందర్‌బాబు ఆద్వర్యంలో చేపట్టిన విద్యుత్ పొలంబాట కార్యక్రమంలో వారు ముఖ్య అతిధులుగా పాల్గొని కొత్తగా నిర్మించిన 100కెవి ట్రాన్సా ఫార్మర్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఏఈ మహేంద్రబాబు



మాట్లాడుతు వేసవి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మండల కేంద్రంలో 43సింగిల్ ఫేజ్ ట్రాన్సాఫార్మర్లు, 100కెవిఏ డిటిఆర్ చార్జ్ చేయబడ్డాయని తెలిపారు. మండలంలో 5990 విద్యుత్ సర్వీసులకు గాను 1,56కోటి గృహజ్యోతి సబ్సిడీ పొందుతున్నారన్నారు. మండలంలో 14లైన్ ఏబి స్విచ్‌స్ వేయడం జరిగిందని తెలిపారు. ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని విద్యుత్ సమస్యలపై 1912లో పిర్యాదు చేసుకోవాలని సూచించారు. మోటార్, స్టార్టర్‌ని రైతు విడిగా ఎర్తింగ్ చేయించుకోవాలని సూచించారు. కరెంట్‌తో చేపలవేట చేయరాదని, చేస్తే చట్టరిత్యానేరమని, ఫెన్సింగ్ కోసం కరెంట్ తీగలు వినియోగించరాదని సూచించారు. ఈకార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది, రైతులు, తదితరులున్నారు.

## మళ్లీ తెరుచుకున్న 'నిఘా' నేత్రాలు

గూడూరు, మార్చి 5, ప్రభాతవార్త

గూడూరులో పలు చోట్ల ప్రధాన రహదారులపై సిసి కెమెరాలను పునరుద్ధరించారు. గతంలో పలువురి సహకారంతో స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు నాలుగేళ్ల క్రితం జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా చేపట్టిన రోడ్డు వెడల్పు పనుల నేపథ్యంలో



పని చేయకుండా పోయాయి. అప్పటి నుండి వాటి పునరుద్ధరణ దిశగా మళ్లీ దృష్టి సారించలేదు. కాగా ఇటీవల గూడూరు సిఐ సూర్యప్రకాష్, ఎస్ఐ గిరిధర్‌రెడ్డిల ఆధ్వర్యంలో సిసి కెమెరాల ఏర్పాటుకు కార్యాచరణ చేపట్టారు. ఈ క్రమంలో మళ్లీ పలువురి సహాయ సహకారాలతో పట్టణ ప్రధాన రహదారిపై పలుచోట్ల నిఘా నేత్రాలను ఏర్పాటు చేసారు. కాకుంటే ఈసారి వైరింగ్‌తో కాకుండా వైఫై ఆధారంతో ఈ సిసి కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఇప్పటి వరకు 12 కెమెరాలను బిగించడం జరిగిందని, మరో రెండు బుల్లెట్ కెమెరాల ఏర్పాటుకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఇందుకొరకు సహకరించిన ప్రతిఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సిసి కెమెరాల వల్ల పట్టణంలోని జాతీయ రహదారిపై జరిగే రోడ్డు ప్రమాదాలు, చోరీ సంఘటనలకు సంబంధించి దర్యాప్తుకు ఎంతో ఉపయోగముంటుందని అన్నారు. ఈ సిసి కెమెరాలకు సంబంధించి పోలీస్‌స్టేషన్‌లో కంట్రోల్ పాయింట్ ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నారు.

## పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన అధికారులు

గూడూరు, మార్చి 5, ప్రభాతవార్త

గూడూరు ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రంలో వార్షిక పరీక్షలు బుధవారం నుండి ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షా కేంద్రంలో కొత్తగూడ మండలానికి చెందిన ఎంజెపి కళాశాల విద్యార్థులతో పాటు గూడూరు జూనియర్ కళాశాల, మండలంలోని దామరవంచ గిరిజన బాలుర గురుకుల కళాశాల, బ్రాహ్మణపల్లి కస్తూర్బా బాలికల గురుకుల కళాశాలల విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. తొలిరోజు ప్రథమ సంవత్సరం విద్యార్థులు 232 మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా అందులో 5గురు గైర్హాజరైనట్లు సెంటర్ సూపరిండెంట్ పరుశురాములు తెలిపారు. ఇదిలా ఉండగా ఈ పరీక్షా కేంద్రాన్ని బుధవారం డిఐఒ మదార్, గూడూరు తహసిల్దార్ శ్వేతలు వేరువేరుగా సందర్శించి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు.

## మంచినీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలి

గూడూరు, మార్చి 5, ప్రభాతవార్త

ఈ వేసవిలో గ్రామాలలో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా మిషన్ భగీరథ, గ్రామపంచాయతీల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని జెడ్పీ సిఇఒ డి పురుషోత్తం కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆయా శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పలు అంశాలపై సమీక్షించారు. మంచినీటి సరఫరాకు సంబంధించి ఎక్కడ ఏ ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నా వెంటనే ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే ప్రత్యామ్నాయ వనరులను కూడా సిద్ధం చేసి ఉంచుకోవాలన్నారు. పైపు లైన్లలో లీకేజీలు గుర్తించి వెంటనే వాటిని సరి చేయాలని ఆదేశించారు. ఇక మండలంలో ఇందిరమ్మ గృహాల మంజూరు కొరకు అర్హులైన వారి జాబితాలను రూపొందించడంలో ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా జాగ్రత్తగా చూసుకోవాలని, ప్రభుత్వ మార్గ నిర్దేశనాలు, నిబంధనలు తప్పక పాటించాలని కోరారు. ఈ విషయంలో పంచాయతీ కార్యదర్శులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ వీరస్వామి, ఎంపిఒ సత్యనారాయణ, భగీరథ డిఇ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన ఇజిఎస్ సామాజిక తనిఖీ

గూడూరు, మార్చి 5, ప్రభాతవార్త

మండలంలో జాతీయ ఉపాధిహామీ పథకం పనులపై చేపట్టిన 15వ సామాజిక తనిఖీ ప్రక్రియ బుధవారం నాటితో ముగిసింది. మండలంలోని 39 గ్రామపంచాయతీల పరిధిలో 2023 ఎప్రిల్ నుండి 2024 మార్చి మాసాంతం వరకు సుమారు రూ.19 కోట్ల నిధులతో చేపట్టిన ఉపాధి పనులపై ఈ సామాజిక తనిఖీ చేపట్టారు. ఇందులో భాగంగా గత నెల 17 నుండి ఈనెల 3 వరకు గ్రామాల వారీగా విలేజ్ సోషల్ ఆడిట్ బృందం పనుల తనిఖీ చేపట్టి గ్రామసభలు నిర్వహించారు. ఆ తర్వాత ఈనెల 4 నుండి మండలస్థాయి హియరింగ్ చేపట్టారు. రెండవ రోజు కూడా ఈ తనిఖీ చేపట్టిన డిఆర్‌డిఒ మధుసూధన్‌రాజు దృష్టికి సోషల్ ఆడిట్ బృందం పలు అభ్యంతరాలను తెచ్చింది. వీటిల్లో 37 గ్రామపంచాయతీల పరిధిల్లో గుర్తించిన అవకతవకలకు సంబంధించి రూ.1.52 లక్షలు రికవరీకి ఆదేశించినట్లు తెలిసింది. పొనుగోడు, పడమటితండా గ్రామపంచాయతీల పరిధిలో ఎలాంటి అభ్యంతరాలను గుర్తించలేదు. ఈ సామాజిక తనిఖీలో అంబుడ్స్‌పర్సన్ ఆడెం, ఎపిఇ మన్మోహన్‌రెడ్డి, ఎంపిడిఒ వీరస్వామి, ఎపిఒ బన్సీలాల్ పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సి విద్యార్థులకు ప్యాడ్స్ పంపిణీ

గూడూరు, మార్చి 5, ప్రభాతవార్త

మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ఎస్ఎస్‌సి విద్యార్థులకు 'ఒక్కరు మారిన చాలు' ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం పరీక్షా ప్యాడ్స్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆ సంస్థ వ్యవస్థాపకుడు



వాంకుడోతు గోపినాథ్ మాట్లాడుతూ గూడూరు, అయోధ్యాపురం, మచ్చర్ల ఉన్నత పాఠశాలలు, బ్రాహ్మణపల్లి కస్తూర్బా గురుకుల విద్యాలయానికి చెందిన ఎస్ఎస్‌సి విద్యార్థులకు ఎమ్మీఒ రవికుమార్ చేతుల మీదుగా పరీక్షా ప్యాడ్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు. గూడూరుకు చెందిన ఎన్ఆర్ఐ ఏపూరు విష్ణువర్ధన్‌రెడ్డి సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడంలో తమ సంస్థ ఎప్పుడూ ముందుంటుందని, ఎస్ఎస్‌సి విద్యార్థులు వార్షిక పరీక్షలను సమర్థవంతంగా ఎదుర్కొని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితులకు పరామర్శ

గూడూరు, మార్చి 5, ప్రభాతవార్త

గూడూరు పట్టణ శివారులోని పలు ఆవాసప్రాంతాలకు చెందిన పలువురు అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని కాంగ్రెస్‌పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు బుధవారం పరామర్శించారు. ఇటీవల కింద పడి గాయపడి సర్జరీ చేయించుకున్న స్థానిక పత్రికా విలేకరి పానుగంటి శ్రీనివాస్ భార్య ప్రసూనను, అంపడిసైటిస్ శస్త్రచికిత్స చేయించుకున్న చంద్రుగూడెంకు చెందిన పంచాయతీ ఉద్యోగి ఎండి కాసింను, బైక్ ప్రమాదంలో గాయపడిన బండి శ్రీను భార్యను, కలకత్తతండాలో అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ వార్డు సభ్యురాలు విజయతో పాటు చందియా, వాంకుడోతు వెంకన్నలను, అదేవిధంగా ఇటీవల మృతి చెందిన నీలం వీరయ్య కుటుంబ సభ్యులను కొమ్మాలు పరామర్శించి ఆర్థికసాయమందించారు. ఆయన వెంట మండల వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, రసూల్, యాకయ్య, శ్రీనివాస్, నాగరాజు తదితరులు ఉన్నారు.






## వాగులో పడి రైతు మృతి

గూడూరు, మార్చి 5, ప్రభాతవార్త

చెట్టు కొమ్మలు నరికే ప్రయత్నంలో ప్రమాదవశాత్తు వాగులో పడి ఒక రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని చిర్రకుంటతండాలో బుధవారం జరిగింది. తండాకు చెందిన భూక్య రాజ్‌కుమార్ (35) తన పొలం వద్ద ఉన్న చెట్టు కొమ్మలు నరికే ప్రయత్నంలో వాగులో పడి మృతి చెందినట్లు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. పాకాలవాగు పక్కన ఉన్న తన వ్యవసాయభూమిలో ఉన్న చెట్టుపైకి నిత్యం కోతులు వస్తూ పొలం పాడు చేస్తున్నాయనే ఉద్దేశ్యంతో ఆ చెట్టు కొమ్మలు నరికేందుకు ఉపక్రమించాడని, వాటిని నరుకుతుండగా ప్రమాదవశాత్తు జారి వాగులో పడి మట్టిలో ఇరుక్కొనిపోయాడని, దాంతో ఊపిరాడక మృతి చెందాడని తెలిపారు. అతని భార్య సునిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహానికి పోస్టుమార్టం చేయించినట్లు ఎస్ఐ తెలిపారు.

## మచ్చర్ల పాఠశాలలో స్వయంపాలన

గూడూరు, మార్చి 5, ప్రభాతవార్త

మండలంలోని మచ్చర్ల ఉన్నత పాఠశాలలో బుధవారం స్వయం



పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుల అవతారమెత్తి తరగతి గదుల్లో బోధన చేయడంలో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఎంపికైన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మంగీలాల్‌తో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మిర్చికి రూ.25వేల మద్దతు ధర చెల్లించాలి

కేసముద్రం, మార్చి 5, ప్రభాతవార్త

మిర్చి పంటకు క్వింటాకు రూ.25 వేల మద్దతు ధర చెల్లించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మార్తినేని పాపారావు, మండల కార్యదర్శి గొడిశాల వెంకన్నలు డిమాండ్ చేసారు. పార్టీ ఆధ్వర్యంలో బుధవారం కేసముద్రం వ్యవసాయమార్కెట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈసారి మిర్చి పంటకు పలు చోట్ల తెగుళ్ల సోకి రైతులు పంట నష్టపోయారని, పెట్టిన పెట్టుబడి కూడా చేతికందని పరిస్థితి నెలకొని ఉందని అన్నారు. రైతే రాజని గొప్పలు చెప్పుకుంటున్న కేంద్ర, రాష్ట్ర పాలకులు మిర్చి రైతును ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా మిర్చి ధర నేడు రూ.12 వేలు మాత్రమే వస్తున్నదన్నారు. సన్నధాన్యానికి బోనస్ ప్రకటించిన ప్రభుత్వం రైతులందరికీ ఇవ్వడంలో విఫలమైందన్నారు. కొద్దిమంది రైతులకే బోనస్ ఖాతాల్లో వేసారన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు జల్లే జయరాజు, చాగంటి కిషన్, నీరుటి జలంధర్, సోమారపు ఎల్లయ్య, ముద్రగోల శ్రీను పాల్గొన్నారు.



# కొడవటంచ జాతర ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

<u>ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో</u>

కొడవటంచ శ్రీ లక్ష్మినరసింహా స్వామి దేవస్థానంలో ఈ నెల 9వ తేదీ నుండి 16వ తేదీ వరకు జరుగుతున్న జాతర ఏర్పాట్లను బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమర్థవంతమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతర ఏర్పాటు పనులతో పాటు భద్రతా ఏర్పాట్లు, మంచినీటి





సదుపాయాలు, పార్కింగ్, పారిశుద్ధ్య మరియు ఇతర ఏర్పాటు పనులను స్వయంగా పరిశీలించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, ట్రాఫిక్ నియంత్రణ, మెడికల్ క్యాంప్‌ల ఏర్పాటు, తాగునీరు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, తాత్కాలిక మరుగుదొడ్లు, భక్తులు పుణ్య స్నానాలు చేసేందుకు సౌకర్యాలు వంటి తదితర పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. వాహనాలు పార్కింగ్ చేసేందుకు పార్కింగ్ స్థలాన్ని గుర్తించి వాహనాలు క్రమబద్ధీకరణకు సైనేజి బోర్డ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. అధికారులు, నిర్వాహకులు కలిసి సమన్వయంతో పనిచేసి భక్తులకు ఉత్తమ సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు తగిన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. అంతకు ముందు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థానం అధికారులు, అర్చకులు దేవాలయ సంప్రదాయం ప్రకారం జిల్లా కలెక్టర్ కు స్వాగతం పలికి స్వామి వారి ఆశీర్వచనం అందచేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎఎస్పీ బోనాల కిషన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ నిర్మల, విద్యుత్ డీఈ పాపిరెడ్డి, ఆలయ ఈవో మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనధికార లేఔట్ల క్రమబద్ధీకరణకై 25శాతం రాయితీ

**-జిల్లా కలెక్టర్**

**అద్వైత్‌కుమార్‌సింగ్**

<u>మహబూబాబాద్ బ్యూరో,మార్చి5,ప్రభాతవార్త:</u>



జిల్లాలో ఉన్న అనధికార లేఔట్ల క్రమబద్ధీకరణ ఈ నెల 31లోగా చేసుకుంటే ప్రభుత్వం 25శాతం రాయితీ ఇస్తుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అధనపు కలెక్టర్‌లు లెనిన్ వత్సల్‌టొప్పొ, కె.వీరబ్రహ్మాచారిలతో కలసి మాట్లాడుతూ ఎల్‌ఆర్‌ఎస్-2020కింద రాష్ట్రవ్యాప్తంగా ధరకాస్తులు వచ్చాయని గత సెప్టెంబర్-2024లో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం కొన్ని ధరఖాస్తులు క్రమబద్ధీకరణ అయ్యాయన్నారు. ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియ సులభతరం చేసేందుకు రిజిస్ట్రేషన్ సమయంలో రుసుం చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవచ్చన్నారు. లక్షా 90వేల వరకు ఎల్‌ఆర్‌ఎస్ ధరకాస్తులు ఆమోదించేవాటికి మార్చి 31తేది లోగా క్రమబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుంలో 25శాతం మినహాయింపు ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేసుకోవాలన్నారు. ఏమైనా అనుమానాలు, ఇబ్బందులు ఎదురైతే సంబందిత మున్సిపల్, గ్రామ పంచాయతీ కార్యాలయాలలోని హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పీసీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, టౌన్ ప్లానింగ్ అధికారి సాయికిరణ్, మున్సిపాలిటిల కమీషనర్లు, మండలాల డిప్యూటి తహశీల్దార్లు పాల్గొన్నారు.

# సమానత్వంతోనే సమాజ పురోగతి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

<u>ములుగు జిల్లా ప్రభాత వార్త,</u>



మార్చి8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగు జిల్లాలో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో వివిధ శాఖలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో నిర్వహిస్తున్న క్రీడలను బుదవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా ఉద్యోగులకు 16 రకాల క్రీడలను నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, క్రీడలలో మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. రెండు రోజులపాటు జరిగే క్రీడలను సంబంధిత అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంచడమే కాకుండా మానసిక దృఢత్వాన్ని ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని దీని ద్వారా వివిధ శాఖల మధ్య ఉద్యోగుల మధ్య మంచి సఖ్యత సమన్వయం ఏర్పడతాయని అన్నారు. అంతేకాకుండా ఈ క్రీడా స్ఫూర్తితో మహిళలందరూ వారి శాఖలలో, ఉద్యోగ, వృత్తులలో ఉత్తమ ప్రతిభను కనబరిచి ప్రజలకు పేదవారికి అందివ్వవలసినటువంటి సేవలను ఉత్తమ రీతిలో అందించాలని కోరుతూ ఈ మహిళా దినోత్సవాన్ని స్ఫూర్తిగా తీసుకొని మహిళలందరూ తమ తమ వ్యక్తిగత జీవితాలలో కూడా ఒక ఉన్నతమైనటువంటి లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించుట కొరకు ముందుకు సాగాలని సూచించారు. షటిల్ ,స్కిప్పింగ్ ,చెస్, క్యారమ్స్, లెమన్ స్పూన్, గన్ని బ్యాగ్స్, మ్యూజికల్ చైర్స్, బెలూన్స్ ఆట వంటి ఆటల పోటీలు మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే.శిరీష , టిజిఓ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ కందుల జీవన్ కుమార్, ట్రెజరర్ ప్రకాష్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ బి లక్ష్మణ నాయక్, జాయింట్ సెక్రెటరీ శైలజ, యశ్వంత్, రఫిక్, టీజీవో బాధ్యులు, టిఎన్జిఓ బాధ్యులు, మహిళా ఉద్యోగులు అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

<u>మహబూబాబాద్ బ్యూరో,మార్చి5,ప్రభాతవార్త:</u>



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురష్కరించుకొని ఈ నెల 8న నిర్వహించే వేడుకలకు సంబందించిన తెలంగాణ గెజిటెడ్ మహిళా ఉద్యోగుల పోస్టర్‌ను బుధవారం కలెక్టర్ చేతులమీదుగా ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సెంట్రల్ అసోసియేషన్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులకు క్రీడాపోటీలు నిర్వహించారు. ఈ నెల 6,7తేదీల్లో నిర్వహించే క్రీడా పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగినిలకు మహిళా దినోత్సవం రోజున బహుమతులు ప్రధానం చేయనున్నట్లు టిజివో జిల్లా అధ్యక్షుడు మహ్మద్ రఫి తెలిపారు. మహిళా ఉద్యోగినిలు ఇంట్లో, సమాజంలో, విద్యా, ఉపాధి రంగాల్లో ముందుండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పు ప్రసాద్, రాజశేఖర్, కృష్ణవేణి, నిలోఫర్, ధనమ్మ, ప్రియదర్శిని పాల్గొన్నారు.

# గోరి కొత్తపల్లి లో పులి సంచారం...!?

## వామ్మో పులి అంటూ వ్యాపిస్తున్న పుకార్లు

<u>రేగొండ, మార్చి 5 ప్రభాతవార్త :</u>



వామ్మో పులి సంచరిస్తుందంటూ పుకార్లు వ్యాపిస్తున్నాయి. ఎక్కడిదో వీడియో తెలియదు కానీ బుధవారం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. మండలంలోని గోరుకొత్తపల్లి శివారులోని బొక్కి చెరువు సమీపంలో చిరుత పులి సంచరిస్తుందని పుకార్లు జోరాందుకున్నాయి. మంగళవారం సాయంత్రం మొక్కజొన్న చేను వద్ద చిరుత పులి తిరుగుతున్న వీడియోను మండల కేంద్రానికి చెందిన ఓ మహిళ చిత్రీకరించిందంటూ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ విషయంపై ప్రభాతవార్త గోరికొత్తపల్లి మండల కేంద్రంలోని కొంతమంది ప్రజలతో చర్చించగా నిజమేనంటూ చెప్తున్నారు. మరి కొంతమంది ఆ వీడియో ఇప్పటిది కాదని, ఎక్కడో జరిగిన వీడియోను సోషల్ మీడియాలో పెడుతున్నారని చెప్తున్నారు. ఈ విషయం మండల కేంద్రానికి చెందిన కొంతమంది యువకులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించినట్లు తెలిసింది.

# ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

<u>ములుగు జిల్లా ప్రభాత వార్త,</u>

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశారు. సీ.సీ కెమెరా నిఘా నీడలో నిబంధనలకు అనుగుణంగానే పరీక్ష నిర్వహిస్తున్నారా? నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? లేదా? అని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ఏ.ఎన్.ఎం, టాయిలెట్స్ అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని సూచించారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి కాపీయింగ్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. ఎలక్ట్రానిక్ వాచ్ లు వంటి ఉపకరణాలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించ కూడదని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి చంద్రకళ, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ తదితరులు ఉన్నారు.



# సమస్యలను పరిష్కరించాలని వినతి

**పరకాల మార్చి 5 (ప్రభాత వార్త )**

పరకాల పట్టణ సమస్యలు పరిస్కరించాలని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సిహెచ్ వెంకటేష్ కు బుదవారం బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో నాయకులు ప్రజా సమస్యలపై వినతిపత్రం అంద జేశారు. పరకాల పురపాలక సంఘంగా ఏర్పడి నప్ప టికీ, నేటికీ పట్టణంలో ప్రధానమైన సమస్యలు పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. మంచినీళ్లు, డ్రైనేజ్ కాలువల నిర్మాణం కొన్ని ప్రాంతాలలో అపరిష్క



ృతంగా ఉన్నాయని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. పట్టణంలో పారిశుద్ధ్యము, నీటి సరఫరా సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ ను ఆ వినతిపత్రం లో కోరారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ పరకాల మున్సిపాలిటీ పరిధిలో చెత్త సేకరణ వాహనాలు (ఆటోలు , ట్రాక్టర్) చెత్త సేకరణలో జాప్యం చేస్తున్న కారణంగా పారిశ్నుద్ధ్య సక్రమంగా లేక చెత్త చెదారంతో కాలువలు నిండి దోమల బారిన పడి ప్రజలు వ్యాధులకు గురై అవకాశం ఉందన్నారు. మున్సిపాలిటీలో సిబ్బంది ఉన్న అధికారుల నిర్లక్షయం వలన పరకాల పట్టణం సమస్యలతో కొట్టుమిట్టాడుతుందని తెలిపారు. గతంలో పరకాల పట్టణానికి అనేక సంవత్సరాలుగా నీటి కొరత ఉండేదని,ప్రభుత్వ అధికారులు సరియైన సమయంలో ముందు జాగ్రత్త తీసుకోకపోవడం వలన తీవ్ర ఇబ్బంది పడేవారన్నారు.వేసవి కాలంలో పరకాల పట్టణ ప్రజలకు ఎలాంటి నీటి కొరత లేకుండా ముందు జాగ్రత్త వహించాలని కోరారు.ఇప్పటికైనా పరకాల పట్టణంలో పారిశ్నుద్ధ్య , నీటి కొరత, పట్టణ ప్రజలకు తమరు సరియైన సౌకర్యాలు కల్పించకుంటే ప్రజలతో మమేకమై భారతీయ జనతా పార్టీ సమస్యలు పరిష్కరించే వరకు పోరాడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ 9 వార్డు మాజీ కౌన్సిలర్ పూర్ణచారి, నాయకులు మార్త బిక్షపతి, కుక్కల విజయ్ కుమార్, సంఘ పురుషోత్తం, బూత్ అధ్యక్షులు దామ సతీష్, ముత్యాల దేవేందర్, సారంగ నరేష్, ఉడుత చిరంజీవి, పల్లెబోయిన భద్రయ్య బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ తక్షణమే అమలు చేయాలి

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాది

**పరకాల మార్చి 5 (ప్రభాత వార్త )**

సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పును అనుసరించి ఎస్సీ వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ డిమాండ్ చేశారు.బుధవారం పరకాల మండలం వెల్లంపల్లి గ్రామంలో లక్షడప్పుల వేల గొంతుకల కళా ప్రదర్శనకు రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో డప్పు ర్యాలీలు నిర్వహించాలనే పిలుపుమేరకు ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పెండల మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ర్యాలీకి ఏకు శంకర్ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విషయం లో జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదిక లో లోపాలను సరిచేసి ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఎస్సీ వర్గీకరణను ఒకటి రెండు మూడు గ్రూపులుగా కాకుండా ఏబిసిడి గ్రూపులుగా కేటాయించి అన్ని కులాలకు సమన్యాయం చేయాలన్నారు. వర్గీకరణ చేయకపోవడంతో మాదిగ, మాదిగ ఉప కులాలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో న్యాయం జరగడం లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎస్సీ వర్గీకరణ చేపట్టి మాదిగ, మాదిగ ఉప కులాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామానడప్పు కళాకారుల ప్రదర్శన చేస్తూ రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంద్వారా కాంగ్రెస్ పార్టీకి పుట్టగతులు లేకుండా చేస్తామన్నారు.త్వరలోనే లక్ష డబ్బులు వెయ్యి గొంతుల కళా ప్రదర్శన హైదరాబాద్ మహానగరంలోఉంటుందని మాదిగ,ఉపకులాలు గ్రామాలలో ర్యాలీలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి పెండల సురేష్, బరిగల కృష్ణ,ఎంఆర్పిఎస్ నాయకులు ఆయా పార్టీలరాజకీయ నాయకులు పెండల రవీందర్, పెండల శోభన్, పెండల ఉదయ్, మచ్చ నవీన్,ఏకు రమేష్, చిలుకల లింగయ్య, ఎర్రోళ్ల సారయ్య,కేతపాక శంకర్,పూరెల్ల సూర్యం,ఏకు మల్లయ్య, మునిగాల అశోక్, మచ్చ శ్రీధర్, కొయ్యడ సదయ్యలు పాల్గొన్నారు.



# షార్ట్ సర్క్యూట్ తో జామాయిల్ తోట దగ్ధం

**పరకాల మార్చి 5 (ప్రభాత వార్త )**

ఏపుగా పెరిగిన జామాయిల్ తోటలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో



తోట మొత్తం దగ్ధమైన సంఘటన పత్తిపాక శివారులో చోటుచేసుకుంది. బుధవారం ఆత్మకూరు మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన బూర పద్మ రమేష్ చెందిన మూడు ఎకరాల వ్యవసాయ భూమిలో జామాయిల్ తోట సాగు చేస్తున్నారు. బుధవారం విద్యుత్ తీగలు తగిలి షార్ట్ సర్క్యూట్ తో జామాయిల్ తోట మొత్తం దగ్ధమైంది. చేతికి వచ్చిన పంట దాదాపు 5 లక్షల పైన విలువ చేసే కర అగ్నికి ఆహుతైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వమే ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

# మధ్యవర్తిత్వంపై హైకోర్టు ఫోకస్‌జిల్లా జస్టిస్ విబీ నిర్మల గీతాంబా

**మార్చి 5, ప్రభాతవార్త బాలసముద్రం :**

కుటుంబ,ఆస్తి తగాదాలు కోర్టు మెట్లు ఎక్కకుండా ఉండేందుకు మద్యవర్తిత్వం ద్వారానే సమస్యలకు పరిష్కారానికి మార్గం ఏర్పడుతుందని జిల్లా లీగల్ సెల్ అథారిటీ చైర్మన్,వరంగల్ జిల్లా జడ్జీ శ్రీమతి విబి నిర్మల గీతాంబా అభిప్రాయపడ్డారు. మధ్య వర్తిత్వం వ్యవస్థను పెద్ద ఎత్తున అమలు పర్చడానికి తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుజన్ పాల్ శ్రీకారం చుట్టారని గీతాంబా తెలిపారు. ఇప్పటికే సమాజంలోని అనేక సామాజిక రుగ్మతలు, క్షణికావేశం వల్ల జరిగే అనర్థాలను స్థానికంగా పెద్ద మనుషుల సమక్షంలో పరిష్కరించబడుతున్నా ఇంకా చట్టాలపై అవగాహన పెంచి కోర్టు మెట్లు ఎక్కకుండా మధ్యమర్తిత్వ వ్యవస్థను పటిష్టం చేయడానికి న్యాయస్థానాలు కంకణం కట్టుకున్నాయని గీతాంబా పేర్కొన్నారు. మధ్యవర్తిత్వం ద్వారా కక్షిదారుల మధ్య పగలు,పట్టింపులు,ప్రతీకారాలు,కక్షపూరిత చర్యలకు తావు ఉండదని గీతాంబా స్పష్టం చేశారు.ఏలాంటి ప్రయోజనం చూసుకోకుండా సామాజిక సేవా ధృక్పథం కలిగిన వివిధ సామాజిక వర్గాల నుండి హన్మకొండ, వరంగల్ జిల్లాల లీగల్ సెల్ అథారిటీ న్యాయ సలహాదారులను ఎంపిక చేయడం జరిగింది అని ఆమె తెలిపారు. వీరి సహకారంతో మరికొన్ని చిన్నచిన్న తగాదాలు కోర్టు మెట్లు ఎక్కకుండా ఉంటే అంతే చాలు అని ఆమె అన్నారు.ఏండ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరుగుతున్న కక్షిదారులకు లోక అదాలత్ ద్వారా రాజీ కుదిర్చి కేసులను పరిష్కరిస్తున్నామని, ఈ ప్రక్రియ ద్వారా అసలు ప్రజలు పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరగకూడదనే లక్ష్యంతో మధ్యవర్తిత్వం మార్గాన్ని ఎంచుకున్నామని గీతాంబా తెలిపారు. హన్మకొండ,వరంగల్ జిల్లాల నుండి ఎంపిక చేసిన న్యాయ సలహాదారులకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుజయ్ పాల్ ఆదేశాల మేరకు చట్టాలపై అవగాహన సదస్సులు కూడా నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ నెల 8 వ తేదీ ఉదయం కాళోజీ కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన మధ్యవర్తుల సదస్సుకు తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుజయ్ పాల్ హాజరవుతారని గీతాంబా తెలిపారు. సమాజంలో నిత్యం సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్న న్యాయ సలహాదారులు ఈ సదస్సులో పాల్గొనాల్సిందిగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హన్మకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, మాతంగి రమేష్ బాబు,ప్రధాన కార్యదర్శి మహ్మద్ ముదాషీర్,ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డ్ గౌరవ సలహాదారులు వేముల సదానందం నేత, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు వడ్నాల నరేందర్, ఎమ్మార్పీయస్ రాష్ట్ర నాయకులు మంద కుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.




# పాలకుర్తి నియోజకవర్గం సస్యశ్యామలం చేస్తున్న ఝూన్సీ రాజేందర్ రెడ్డి

**రాయపర్తి ప్రభాతవార్త మార్చ్ 5**

పాలకుర్తి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడమే మా యొక్క



లక్ష్యం అని పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝూన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం లోని అన్ని మండలాలకు ఎస్సారెస్పీ తెనాలి ద్వారా చివరి ఆయకట్టు వరకు నీరు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, కిసాన్ జిల్లా అధ్యక్షులు చెరుకు నాగేశ్వరరావు,రైతులు రామా నాయక్, గుగులోతు యాకుబ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి.

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ,

**రాయపర్తి ప్రభాతవార్త మార్చి 5**

చాలా కాలంగా కోర్టులో పెండింగ్ లో వున్న కేసుల పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని రాయపర్తి ఎస్సై శ్రవణ్ కుమార,వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ



నెల 8న నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అన్ని కోర్టు ప్రాంగణాల్లో నిర్వహించబడును. ఈ లోక్ అదాలత్ ద్వారా చట్టరీత్యా రాజీకి అర్హమైన క్రిమినల్ కేసులతో పాటు రాజీపడదగిన సివిల్ కేసులు, భూ వివాదాలు, వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్‌ఫండ్ కేసులు, చెక్‌బౌన్స్ కేసులు, వైవాహిక కేసులు, తగాదాలు, అన్ని రకాల ట్రాఫిక్ కేసులకు సంబంధించి జాతీయ లోక్ అదాలత్‌నందు ఇరువర్గాల కక్షీదారులు అంగీకారయోగ్యమైన సత్వర పరిష్కారం ఈ లోక్ అదాలత్ ద్వారా పొందవచ్చని, ఇరువర్గాల కక్షిదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగించుకొని సమస్యలను పరిష్కరించుకోవాలని, మరిన్ని వివరాలను కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను సంప్రదించాల్సిందిగా పోలీస్ కమిషనర్ తెలిపారు.

# పురుషుల సైక్లింగ్ పోటీలు ప్రారంభించిన కేయూవిసి

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చ్ 5 ప్రభాతవార్త:**

కాకతీయ విశ్వవిద్యాలయం నిర్వహించిన సైక్లింగ్ (పురుషుల) పోటిలను విశ్వవిద్యాలయ క్రీడా కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య సమక్షం లో వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి మార్చి 5 వ తేది ఉదయం జెండా ఉపి ప్రారంభించారు, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్సు కాలేజీ కి చెందినా మహమ్మద్ హబీబుద్దిన్, హనంకొండ అరుణోదయ కాలేజీ కి చెందినా ఎన్. రాకేశ్, మాస్టర్ జీ కాలేజీ కి చెందినా మహమ్మద్ రీయాజ్, కిట్స్ కాలేజీ కి చెందినా సంజీవ్, లోకేష్, కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ కి చెందినా జి.రాజకృష్ణ ఉనట్టు క్రీడా కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య తెలిపారు. ఎంపిక అయిన క్రీడా కారులను భవిష్యత్ లో జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ పోటిలలో పాల్గొంటారు అని తెలిపారు.



## ఆర్ట్స్ కళాశాల విద్యార్థులకు బహుమతులు!

ఎడ్యుకేషన్ కేయూ, మార్చ్ 5 ప్రభాతవార్త :
హనుమకొండ నెహ్రూ యువక కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన



సంస్కృతి కోత్సవ( కల్చరల్ ఫేస్ట్) పోటీలలో ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు ఉత్తమ బహుమతి సాధించినట్లు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు మరింత కష్టపడి జాతీయస్థాయిలో కూడా రాణించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం అధికారి డాక్టర్ శ్రీదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యక్తి జీవితానికి ఆధారం డిఎన్ఏ

ఎడ్యుకేషన్ కేయు, మార్చ్ 5 ప్రభాతవార్త :
"వ్యక్తి జీవితానికి ఆధారం దీవితి" అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి అన్నారు, విశ్వవిద్యాలయ జూవాలజి విభాగ సెమినార్ హాల్ లో విభాగ అధిపతి ఆచార్య జి.షమితా అధ్యక్షతన, ఫిబ్రవరి 5 - 6 తెదిలల్లో నిర్వహిస్తున్న రెండు రోజుల కార్యశాల uses of recombinant DNA technology in health care లో పాల్గొని విద్యార్థుల ను ఉద్దేశించి ప్రసంగించారు, వ్యవసాయం, పశువుల సంపద,




ఆహార ఉత్పత్తి, పరిశ్రమలలో ఉపయోగపడుతుంది అన్నారు, ఒక చిన్న మలిక్యుల్ ఒక వ్యక్తి జీవితాన్ని మాత్రమే కాదు దేశాల ఆర్థిక వ్యవస్థను మార్చగలదు అన్నారు, వ్యాధుల నివారణ, చికిత్స లలో అపరిమితమైన ఆవశ్యకత ఉంది అన్నారు, భవిష్యత్ లో చాల ప్రాదాన్యత ఉంది అన్నారు, కోవిడ్ - 19 సమయం లో ప్రధాన భూమిక వహించింది అన్నారు, బెంగళూర్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ సైన్సు ఆచార్యులు డాక్టర్ పూండి ఎన్. రంగరాజన్ తన కీలక ఉపన్యాసం లో పుట్టినప్పటి నుంచి ఎన్నో వ్యాక్సిన్ లు వాడకం జర్గుతుంది, రోగ నిరోధక వ్యవస్థ, యాంటి బాడీ ల అబివృద్ధి లో, కరోనా సమయం లో వ్యాక్సిన్ ల ప్రాధాన్యత గుర్తు చేసారు, ఈ కార్యక్రమం లో డీన్ ఆచార్య జి.హనుమంత్, పాఠ్య ప్రణాళిక అద్యక్షులు ఆచార్య ఈసం నారాయణ, ఆచార్య వై. వెంకయ్య, ఆచార్య మామిడాల ఇస్తారి తో పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ గా ఆచార్య మనోహర్

ఎడ్యుకేషన్ కేయూ, మార్చ్ ఐదు ప్రభాతవార్త:
కాకతీయ విశ్వవిద్యాలయ విద్యా కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ గా ఆచార్య టి మనోహర్ కు అదనపు బాధ్యతలు ఇస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఉత్తర్వులు అందచేసారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య టి.మనోహర్ ను అబినందించారు.



## నేషనల్ యూత్ పార్లమెంట్ పోస్టర్ ఆవిష్కరణ

ఎడ్యుకేషన్ కేయు, మార్చ్ 5 ప్రభాతవార్త :
కాకతీయ విశ్వవిద్యాలయంలో నేషనల్ యూత్ పార్లమెంట్ పోస్టర్ ఆవిష్కరణ -"భారతదేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని" కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు మార్చి 5 వ తేది న కమిటీ హాల్ ఆవిష్కరించారు, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు నేషనల్ యూత్ పార్లమెంట్ జిల్లా స్థాయి కార్యక్రమ ఈ సందర్భంగా మాట్లాడుతూ,




యువత తమ మేధాశక్తిని ఉపయోగించి దేశాన్ని ప్రపంచ స్థాయిలో ముందుకు తీసుకెళ్లేలా కృషి చేయాలని సూచించారు. 18 నుంచి 25 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన యువత అందరూ ఈ పోటీల్లో పాల్గొనవచ్చుని, మై భారత్ పోర్టల్ ద్వారా అప్లై చేసుకొని జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనిపించిన వాళ్ళు ఢిల్లీలోని జరిగే యూత్ పార్లమెంట్లో పాల్గొనడానికి అవకాశం కల్పిస్తారని వారు తెలిపారు. మరిన్ని వివరాల కోసం సీనియర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వికాస్ (76609 39019), శ్రీజ (63033 50918) ను సాయంత్రం 4:30 గంటల లోపు సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా. రాంచంద్రమ్, ప్రిన్సిపాల్ డా. టి. మనోహర్, వైస్ ప్రిన్సిపాల్ డా. కె. మమత, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఈసం నారాయణ, నెహ్రూ యువ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు రాధిక, సుజాత, సునీత పాల్గొన్నారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని అధికారులు సూచించారు. చీ

## మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రేస్ కడియం రాజీనామా చేసి నీతి నిజాయితి నిరూపించుకోవాలి.

### మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య

రఘునాథపల్లి, మార్చి 5 ప్రభాతవార్త:
గడచిన 14 నెలలుగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు. మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుందని తెలంగాణ తొలి ఉపముఖ్యమంత్రి, స్టేషనఘనపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. బుధవారం రఘునాథపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ తాటికొండ రాజయ్య పాల్గొని మాట్లాడుతూ రైతులకు సరైన కాలంలో నీళ్లు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వం : ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తుందని అన్నారు. కడియం శ్రీహరి కేవలం మాటలకే పరిమితం అవుతూ రూ. 1000 కోట్లు అని మాయ మాటలు చెపుతూ ఏక్కడ కూడా తట్టెడు మట్టి కూడా ఇప్పటివరకు తీయలేదని అన్నారు. విలువలు మాట్లాడే కడియం శ్రీహరి ఏమాత్రం రాజ్యాంగ విలువలు ఉంటే వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తిరిగి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి గెలిచి ఆయన నీతి నిజాయితీ నిరూపించుకోవాలి అన్నారు. ఏప్రిల్ నెలలో టిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా రజత జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఇప్పటికి కేసీఆర్ పిలుపునిచ్చారని అన్నారు. అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ మెంబర్షిప్ కూడా మళ్లీ ప్రారంభించి మెంబర్షిప్ పూర్తయిన తర్వాత గ్రామస్థాయి నుంచి నియోజకవర్గస్థాయి రాష్ట్రస్థాయి వరకు మళ్లీ కొత్తగా కమిటీలు ఏర్పరచుకోబడతాయని అన్నారు. కాబట్టి పత్తి ఒక్కరూ ప్రతిపక్షంగా, ప్రజల పక్షాన పోరాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలకు కూడా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జడ్పీ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ మారపాక రవి. మాజీ జడ్పీటీసీ బానోతు శారత; మ్యాట్ ఎంపీపీ వై.కుమార్ గౌడ్, జిల్లా నాయకులు, జిల్లా యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## కేసముద్రం డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

కేసముద్రం, మార్చి 5, ప్రభాతవార్త
డిగ్రీ ఫలితాలలో కేసముద్రం డిగ్రీ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. కాకతీయ యూనివర్సిటీ విడుదల చేసిన మొదటి సెమిస్టర్ ఫలితాల్లో ఈ కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయి ర్యాంకులు సాధించారు. బిఎస్సీలో జమ్ముల ఉమాభార్గవి 8.43, ఎర్రబోయిన సౌజన్య 7.5, వెలిశోజు అమ్ములు 6.9 జిపిఎ సాధించి జిల్లా స్థాయిలో నిలిచారని ప్రిన్సిపాల్ డాక్టర్ డి రాజు తెలిపారు. విద్యార్థులను ఆయన అభినందించారు.

## రెమ్యునరేషన్ వెంటనే చెల్లించాలి

కేసముద్రం, మార్చి 5, ప్రభాతవార్త
రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన కులుగణన కార్యక్రమంలో సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లుగా విధులు నిర్వహించిన మండలంలోని ఉపాధ్యాయులకు వెంటనే రెమ్యునరేషన్ చెల్లించాలని పిఆర్టీయు మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు గోపాల శ్రీధర్, బీరం జనార్ధన్‌రెడ్డిలు డిమాండ్ చేసారు. సర్వేలో పాల్గొన్న సూపర్వైజర్లకు రూ.12 వేలు, ఎన్యుమరేటర్లకు రూ.10 వేలు, డిఇఓలకు ప్రతి ధరఖాస్తుకు రూ. 30చొప్పన రెమ్యునరేషన్ చెల్లించాల్సి ఉందని అన్నారు. కేసముద్రం మండలంలో సర్వే కొరకు సూపర్వైజర్లుగా 18 మంది, ఎన్యుమరేటర్లుగా 191 మంది, డాటాఎంట్రీ ఆపరేటర్లు 188 మంది విధులు నిర్వహించారని, సర్వే పూర్తి చేసి మూడు మాసాలు కావస్తున్న వారికి రెమ్యునరేషన్ చెల్లించకపోవడం భాధాకరమని అన్నారు. ఇప్పటికైనా వెంటనే రెమ్యునరేషన్ చెల్లించాలని కోరారు.

## ఉప్పల్ గ్రామ అభివృద్ధికి రూ. 30 లక్షల మంజూరు

### -- సిసి రోడ్డు నిర్మాణం కోసం భూమి పూజ

కమలాపూర్, ప్రభాత వార్త:
కమలాపూర్ మండలంలోని ఉప్పల్ గ్రామ పంచాయతీ గ్రామ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుండి రూ. 30 లక్షలు మంజూరు అవడంతో పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్ చేసిన ప్రయత్నాలకు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నేతలు, బిజెపి నాయకులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు. బిజెపి మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్ మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధి ద్వారానే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వ హయాంలో గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టి భారీ నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. అలాగే బండి సంజయ్ కుమార్ మండల అభివృద్ధికి మొత్తం రూ. 1.17 కోట్లు కేటాయించడం హర్షణీయమని, ఈ నిధులతో మరిన్ని అభివృద్ధి పనులు జరగనున్నాయని తెలిపారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో బిజెపి నాయకులు తోట సురేష్, చిట్టి సుందరయ్య, మెడిపెల్లి రాజు, బండి సంపత్, బండారి సుధాకర్, దండవీని శ్రీనివాస్, లచ్చన్న, పిట్టల సతీష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ నేతలు కూడా హాజరై అభివృద్ధికి మద్దతు తెలిపారు. మారేపెల్లి నవీన్, ఎర్రబెల్లి దేవేందర్ రావు, ఎర్రబెల్లి సంపత్ రావు, ర్యాకం మొండయ్య, రాజమోళి, తోట సురేష్, చిట్టి సుందరయ్య, మెడిపెల్లి రాజు, బండి సంపత్, బండారి సుధాకర్, దండవీని శ్రీనివాస్, లచ్చన్న, పిట్టల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను రద్దు చేయాలని కమిషనర్ కు వినతి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:
హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య కు బుధవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను రద్దు చేయాలని మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ ను హుజురాబాద్ లో నెలకొల్పుటకు ప్రభుత్వం ప్రతిపాదనలు పంపారని తెలియడంతో ఇట్టి ప్రతిపాదనలను ప్రజా సంఘాల నాయకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ఈ డంపింగ్ యార్డ్ హుజురాబాద్ పరిసర ప్రాంతంలో ఏర్పాటు చేస్తే హుజురాబాద్ పరిసర ప్రజలు, పట్టణ ప్రజలు అస్తమా, క్యాన్సర్ పేషెంట్లుగా మారి ఇబ్బందులకు గురి అవుతారని తీవ్రంగా ఆందోళన చేశారు. కావున డంపింగ్ యార్డ్ ఏర్పాటు విరమించుకోవాలని కమిషనర్ కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, బిసి కులగణన మండల కన్వీనర్ మార్త రవీందర్, వేల్పుల ప్రభాకర్, ప్రజా సంఘాల నాయకులు, పర్యావరణ కమిటి అధ్యక్షులు ఖాలీద్ హుస్సేన్, అంబేద్కర్ జయంతి కమిటీ అధ్యక్షులు ఉప్పు శ్రీనివాస్, పూలే జయంతి కమిటి అధ్యక్షులు గడిపే రాజు, స్వేరో నెట్ వర్క్ రాష్ట్ర కన్వీనర్ కొలిపాక సమ్మయ్య, ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు, మీడియా కన్వీనర్ తులసి లక్ష్మణ మూర్తి, పెండ్యాల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.